Reg. No. 1118. విడివత్రిక రెండు అణాలు

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO Editor : S. SAMBHU PRASAD.

Vol 30. Andhra Patrika Madras, Thursday, 13-5-43 No. 35

వాన్ ఆర్నింఖైది

ట్యూనిషియా యుద్ధం ఆఖరు

లండను, మే 12:—

బుధవారం రాత్రి 10 గంటల ప్రాంతమున ట్యూనిసియాలో యుద్ధము ఆఖరైనట్లు మిత్రవర్గపు అధికారరీత్యా ప్రకటించెను.

జర్మని సేనాని వాన్ ఆర్నింఖైదీగ చిక్కినట్లు ప్రకటింప బడినవి.

బాఢ్వీపకల్ప ఆక్రమణము

బాఢ్వీపకల్పమును బ్రిటిషువారు ఇంచుమించు పూర్తిగా ఆక్రమించిరి. ద్వీపకల్పం యొక్క అగ్రము దాకాపోయిరి. ఎక్కడ నైనను ఒకచోట కొద్దిగా జర్మను ఇటాలియనుసేన ఉన్నప్పటికి అది యుద్ధము చేయుటకు సమర్థముకాదు.

వాన్ ఆర్నింఖైదీ

బాఢ్వీపకల్పము చుట్టు బ్రిటిషు నౌకాదళమును మిత్రవిమానములను కాపుండుటవల్ల అచ్చటినుండి సిసిలీకి జర్మనుసేనలేకాక జర్మను సర్వసేనానియగు వాన్ ఆర్నింగారు కూడ పారిపోజాలక పోయిరి. ఇది చాలా గొప్ప విశేషము. ఆర్నింగారు ఖైదీగా చిక్కినట్లు మిత్రమండలి ప్రకటనలో కలదు. ఆర్నింగారి వయస్సు 52, వీరితల్లి ఆంగ్లేయవనిత యైనప్పటికి ఇంగ్లండన్నను ఆంగ్లేయులన్నను వీరికి అపరిమితమైన క్రోధము. ఆంగ్లేయుల పట్ల క్రోధము ఈర్ష్య పెంపొందించుకొనవలెనని వీరు తరచు తమసైనికులను ఉద్బోధించుచుండిరి.

ట్యూనిసుకు ఆగ్నేయమున బాఢ్వీపకల్పము ప్రారంభమగుచోట ఘోరమగు టాంకుయుద్ధము జరిగిన స్థలము ఇప్పుడు చాలావరకు ప్రశాంతముగా నున్నది. మిత్రసేనల సమ్మెటబోట్లవల్ల శత్రువుకు ఊపిరి సలుపుటకును యుద్ధమునకు పునరాయత్తమగుటకును తీవ్రజ్వరమైనను శ్వాసవధి చిక్కినది కాదు. అతని సప్లయి మార్గములను, సప్లయి మోటారు శకటములను బ్రిటిషు అమెరికను విమానములు విధ్వంసకాండ మొనరించెను. సిసిలీకిపోవు పలాయన మార్గమును అడ్డుపెట్టెను.

మంగళవారంరాత్రి మిత్రసైనికులు ద్వీపకల్పముయొక్క అగ్రమున నున్న అడ్డారు కనుమవద్ద అడ్డుపెట్టిరి.

ఆర్నింగారి క్రింద పనిచేయుచుండిన జర్మనుసేనానులలో మిత్రసేనకు ఖైదీలైన 11 మందిలో, జర్మనుల 90 వ కాల్బల డివిజనుకు అధిపతులను వాన్ స్పాన్ నెక్ గారును 10 వ టాంకు డివిజను నాయకులనురాయిక్ గారును ముఖ్యులు.

మొత్తం జర్మను నష్టము

ఉత్తరాఫ్రికాలో బ్రిటిషువారు యుద్ధము మొదలు పెట్టినప్పటినుండి అచ్చట ఇంతవరకు 12 డివిజనుల జర్మనుసేన 36 డివిజనుల ఇటాలియనుసేన నాశనమైనది. 4 లక్షలమంది శత్రుసైనికులు ఖైదీలైరి.

ఎక్ ఫెడవిల్లికి ఉత్తరమున

ఉత్తర ట్యూనీసియా దక్షిణప్రాంతమున ఎక్ ఫెడవిల్లికి ఉత్తరమున 40 కి మీలలో కొంతలో శత్రుప్రతిఘటన మండెను. అది కూడ అంతమైనది. చాలా యుద్ధసామగ్రిని దిగవిడిచి శత్రువు పారిపోవుచున్నాడు. ఇక్కడను బాఢ్వీపకల్పములోను తప్ప ట్యూనీసియాలో ఇతర ప్రదేశములలో ఇది వరకే యుద్ధము నుగియుటచే ప్రజలందరు ఊపిరి పీల్చుకొని సేమ్మదిగా నున్నారు.

జర్మనుల బింకం

న్యూఢిల్లీలోను పైనికాధిపతి ఫ్రేజర్గారు స్పాన్ నెక్ గారి 90 వ జర్మను కాల్బలము లొంగిపోవలెనని మరతులు పంపినప్పుడు జర్మను లా మరతులను నిరాకరించి కంఠములో ప్రాణము లున్నంతవరకు పోరెదము అని సగర్వముగా సమాధానము చెప్పిరి. కాని యుద్ధపు వేడి ఎక్కడను ఎక్కడను తమకు అపజయము నిశ్చయమని తెలిసి మరతుల కంగీకరించి వచ్చి నిలాయుధులై లొంగిపోయిరి.

మిత్రసైనిక శిబిరములో సంతసము

ట్యూనీసియా యుద్ధమును జయప్రదముగ ముగింప గలిగినందుకు మిత్రసేనల శిబిరములో సంతోషము వెల్లి విరియుచున్నది.

ఉత్తరాఫ్రికాలో శత్రు సైనికుల సంఖ్య మొత్తం 4 లక్షలనుట ఉజ్జాయింపేగాని క్రొత్తగా ఇంకను చాలామంది ఖైదీలగుచున్నారు.

ఫ్రెంచి బ్రిటిషుసేనల కలయిక

జాఘూరను ప్రదేశములోని ఫ్రెంచిసేన, అచ్చటి శత్రుసేన లొంగిపోయిన తర్వాత, తూర్పుగా వచ్చి ఉత్తరమునుండి వచ్చు బ్రిటిషుసేనలను కలసికొనెను.

మిత్రమండలి ప్రకటన

మిత్రమండలిప్రకటనలో ఇట్లు కలదు:—

"జాఘూరి చాకు పడమర కొండలలోనున్న శత్రుసేనను చుట్టుముట్టితిమి. బాఢ్వీపకల్పములోని శత్రుసేనకు అన్ని వైపులను దిగ్బంధన మేర్పడెను."

మిత్రసేనల కలయిక

జాఘూరి, బాఢ్వీపకల్పపు దక్షిణపు కోస్తా మొదటనుండు హమ్మామెటుకును అక్షమ బ్రిటిషుసైన్యము పోరుచున్న ఎక్ ఫిడవిల్లీ ప్రదేశమునకు మధ్యగా నున్నది. హమ్మామెటును జయించిన అరవ బ్రిటిషుటాంకు దళము దక్షిణముగా జాఘూరికు వచ్చెను. ఈ టాంకు దళమునే జాఘూరనునుండి బయలుదేరిన ఫ్రెంచిసేన సంధించెను. ఈ టాంకుదళము కొంచెము దక్షిణమునకు వచ్చిన అక్షమ బ్రిటిషుసైన్యమును కలసికొనెను. మిత్రసేన లన్నివైపుల అలముకొనుటచేత జాఘీచాలోని శత్రుసేన ఎక్కువ కాలము పోరజాలకపోవుటలో ఆశ్చర్యమేమియు లేదు. ఈ ప్రదేశములో గొప్ప శత్రువిమానాశ్రయముగా నుండిన మేరీదూజిట్ బ్రిటిషు వశమైనది.

అమెరికనుల ఘనకార్యము

అచ్చగా ఫ్రెంచి అమెరికను సేనలు 37998 మంది శత్రుసైనికులను ఖైదు చేసినట్లు అమెరికనులు లెక్క వేసిరి. వీరిలో 33498 మంది జర్మనులు.

యుద్ధసామగ్రి స్వాధీనం

శత్రుసేనలు ముందుగా తమ యుద్ధసామగ్రిని తెచ్చి సమర్పించిగాని లొంగిపోవుటకు వీలులేదని మిత్రసేనానులు మరతు విధించుటచేత కావలసినంత యుద్ధసామగ్రి మిత్రసేనలకు లభించుచున్నది.

మిత్రవిమానదాడులు

ట్యూనీసియాసమీపమున మిత్రవిమానములు సిసిలీలో మర్సాలా జలవిమానాశ్రయమునాద దాడిసాగించి అడ్డమువచ్చిన 15 జర్మను ఫైటరు విమానములను జాళనము చేసెను. పాంటి లేరియా దీవిపైన దాడి వెడలి లిక్కొన్ని బాంబులు వేసెను. ట్యూనీసియాలో బాఢ్వీపకల్పముమీదకూడ "కొంతసేపు దాడి కొనసాగెను." కానీ తర్వాత అచ్చట చాలా వరకు యుద్ధము ముగిసి బాంబులు వేయుటకు తగిన లక్ష్యములు దొరకకపోవుటవల్ల దాడి ఆగిపోయెను. ఎక్ ఫిడవిల్లికి ఉత్తరమున కొంత పట్టుదలతో పోరాడిన జర్మను సేనకు బ్రిటిషువిమానములవల్ల బాధలు తప్పలేదు. అచ్చటచ్చట మిగిలియున్న జర్మను సైనికులను ఈ విమానములు తుదముట్టించుచున్నవి.

మిత్రవిమానసమష్టి పుష్పగుచ్ఛము

ఆదివారమునాడు సిసిలీపైకి పోయినట్టి 400 మిత్రవిమానములలో 8 మాత్రమే కూలెను. నిన్న (గురువారమందలి) ఒకటి మాత్రమే ధ్వంసమయ్యెను.

ట్యూనీసియాలో శత్రుఖైదీల సంఖ్య లక్షకు హెచ్చినది

మిత్రమండలి ప్రకటించినవార్తల ప్రకారము ట్యూనీసియా ఆఖరుఘట్టములలో ఖైదీలైన జర్మను ఇటాలియనులసంఖ్య లక్షకు తగ్గదు. ఆ లక్షలో సుమారు 38 వేల అచ్చగా అమెరికనులకు ఫ్రెంచివారికి పట్టుపడినవారు.

ఉత్తరాఫ్రికాలో మొత్తం 4 లక్షలు

ఉత్తరాఫ్రికాలో లిబియా యుద్ధారంభమునుండి ట్యూనీసియా యుద్ధాంతమువరకు ఖైదీలైన శత్రు సైనికులను లెక్కవేసినచో 4 లక్షలకు తగ్గదు.

అలెగ్జాండరు సేనానికి అభినందనాలు

లండను, మే 12:—

ఉత్తరాఫ్రికాలో మీరు మీ సేనలను సమర్థంగా నడిపించి సాధించిన విజయమునకు అభినందించుచున్నామని యీనెలు హోవరు (ఉత్తరాఫ్రికారంగ సర్వసేనాని) ఉత్తరాఫ్రికారంగ బ్రిటిషు సర్వసేనానియగు అలెగ్జాండరుగారికి అభినందన సందేశమును పంపెను.

అందుకు అలెగ్జాండరుగారు తమ కృతజ్ఞత నెరింగించుచు తిరిగి సందేశము పంపిరి.

"గోర్టుప్రభువు యీనెలుహోవరుగారికి తంతివార్త పంపెను. మాల్టాదీవిలో కూడా నేడు విజయఘంటా నినాదములు మ్రోగుచున్నవని తెలియజేసిరి.

వాషింగుటను సంప్రదింపులు

వావెలు సేనానికూడ పాల్గొనుచున్నారు

వాషింగ్టను, మే 12:—

ఫీల్డుమార్షలు వావెలుగారుకూడా చర్చిలు పరివారంతో అమెరికాలోని వాషింగ్టను నగరానికి వెళ్లిరి. ఈ విషయమును రూజువెల్టు కార్యదర్శియగు స్టీఫెనుయర్లీగారు నేడు తెలియజేసిరి.

చర్చిలుగారితో అమెరికాకుపోవుటకు పూర్వం వావెలుసేనాని కొలది దినములు ఇంగ్లాండులోనే మకాము చేసియుండెను. వీరు రాజుగారిని సందర్శించి మాట్లాడిరి. ఇండియానుంచి వావెలు సేనాని బయలుదేరి వెళ్లినప్పుడు వారి ప్రయాణవిషయం అస్పష్టపరచబడలేదు.

చర్చిలుగారి పరివారం

చర్చిలు ప్రధానిబెంట అమెరికాకు వెళ్లిన వారిలో యీ క్రింది అధికార ప్రముఖులు కలరు.

1. వావెలు సేనాని
2. అడ్మిరలు సర్ సోమర్విల్లీ గారు (ప్రాచ్య బ్రిటిషు నౌకాదళాధిపతి).
3. లేదర్సు ప్రభువు, యుద్ధసామగ్రి రవాణా శాఖమంత్రి.
4. మార్షలు సర్ రిచర్డుపియర్సీ గారు (ఇండియాలోని విమానదళాధిపతి).
(5) షెర్వెలు ప్రభువు (పేమాస్టరు జనరలు).
(6) జనరలు సర్ ఆలను బ్రూకు (సైనిక వ్యవహార శాఖాధిపతి).
(7) సర్ డస్లీపొండు (బ్రిటిషు నౌకాదళ సర్వాధిపతి)
(8) విమానశాఖా సర్వాధిపతి, సర్ చార్లెసు పోర్టాలు.
(9) రక్షణశాఖాధిపతి జేజరు జనరలు సర్ హేస్టింగ్సు ఇస్మేగారు.
(10) యుద్ధశాఖా సహాయకార్యదర్శి.

అమెరికాప్రభుత్వ సైనిక వ్యవహార శాఖాధిపతులకున్నూ, బ్రిటిషు ప్రభుత్వ సైనిక వ్యవహార శాఖాధిపతులకున్నూ పరస్పర సంప్రతింపులు కొన్ని జరుగును.

బీవరుబ్రూకు ప్రభువుకూడా చర్చిలుగారితో అమెరికాకు వచ్చెనుకాని, యీ సంప్రతింపు సమావేశాలకు వారు హాజరుకాలేదు, అని తెలియుచున్నది.

బీవరుబ్రూకుప్రభువు అదివరకే అమెరికాకు పోవలెనని నిర్ణయించుకొని యుండెను. చర్చిలుగారు అమెరికాకు వచ్చినతేదీ నాటికే వారుకూడా అమెరికాకు వచ్చిరి.

రూజువెల్టుగారు తమ ఆఫీసులో కొంతకాలమున్నూ వైటుహవుసు భవనంలో (చర్చిలుగారు మకాంచేసిన భవనములో) కొంతకాలమున్నూ గడపెదరు. ఆఫీసులో రూజువెల్టుగారికి అదివరకే కొన్నిపనులు పూర్వ నిర్ణీతకార్యక్రమానుసారం నిర్ణయింపబడి యుండెను. దీనినిబట్టి చూడగా చర్చిలుగారికాక చాలా ఆకస్మికంగా జరిగెనని తెలియుచున్నది. ట్యునీసియాలోని యుద్ధం చర్చిలుగారు అంచనా వేసిన వాయిదాకంటె చాలా ముందుగా ముగియుటవల్లనే వారు ఆకస్మికముగా అమెరికాకు రావడం సంభవించెనని యూహించుచున్నవి.

చర్చిలు ఎక్కడ ఉన్నాడో జర్మనులకు తెలియదు

చర్చిలుగారు కెయిరో నగరం వెళ్లినయు అచట మిత్రమండలి పెద్ద సైనికవ్యవహారసభ జరుగుచున్న దనిన్ని జర్మను రేడియో టోకియో రాత్రి ప్రకటించెను.

జర్మను అధికారులకి లోబడిన వార్తా సంఘము ఇట్లు ప్రకటించెను.

మాస్కో నగరంలో స్టాలిను, చర్చిలు, రూజువెల్టుగారు సమావేశమై మాట్లాడుచున్నారు.

జపానుమీదను బొట్లరుమీదను ఓకేపర్యాయం దండయాత్ర

లండను, మే 12:—

వాషింగటనులోని రూటరు ప్రత్యేక విలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

రూజువెల్టు-చర్చిలు సంభాషణలయందు ఇండియానుంచి వచ్చిన ముస్సరు సైనిక వ్యవహారాధికారులు పాల్గొనుచున్నారు. దానిని బట్టి చూడగా, అటు యూరోపుఖండం మీదకు మిత్రమండలి దండయాత్ర సాగింపబడుటయేగాక నేలమీదను, సముద్రమీదను గాలిలోను మిత్రమండలి విజృంభించి జపానువారిమీద కూడా దెబ్బకొట్టుటకు ఆలోచించుచున్నదని బోధపడుచున్నది. బర్మాకుండా చైనావారు పోయేరోడ్డును బ్రిటిషువారు తిరిగి వశపరచుకొనవలెనని ఆలోచిస్తున్నారు.

చైనాలో మిత్రమండలిబలమును కేంద్రీకరించి అక్కడినుంచి జపానుమీదకు దండెత్తవలెనని రూజువెల్టుగారి సంకల్పం.

(1) వావెలుసేనాని, (2) అడ్మిరలు సర్ సోమర్విల్లీ, (3) సర్ రిచర్డుపియర్సీగార్లకు అయిరోపాఖండ దండయాత్రవ్యవహారములతో ప్రమక్తి లేదు. కాని వారుకూడా యీ సంభాషణలయందు పాల్గొనుచున్నారు.

జోసెఫ్ స్టిల్వెలుగారు జనరలు క్లెయిటెనాటుగారు అమెరికాకు వెళ్లి జపానుబల విజృంభణప్రమాదములను రూజువెల్టుకు విశదపరచిరి.

చర్చాశాలవైపు జోహులు

రూజువెల్టు - చర్చిలుగార్లు ఏ స్వరహారాలు కూర్చుచున్నారనే విషయమై అమెరికను పత్రికలు ఇట్లు వ్రాయుచున్నవి:

న్యూయార్కు టైమ్సు పత్రిక:—అయిరోపా ఖండంమీదకు దండయాత్ర సాగించు విషయమై మాట్లాడుకున్నారు.

న్యూయార్కు హెరాల్డు, (ట్రిబ్యూను పత్రిక) ఉత్తరాఫ్రికాలో సాధించబడినవిజయమును అమెరికా ఇంగ్లాండులు సమష్టిగా సద్వినియోగ మొనర్చుకొనుటకై సమష్టిగా ఇంకను కలసి వ్యవహరింపగలవు. ఈ సదస్సు కాశమును అమెరికా ఇంగ్లాండులు చేజారనీయవు.

న్యూయార్కు టైమ్సు:— కాసబ్లాంకాలో చర్చిలు రూజువెల్టుగార్లు కలిసి మాట్లాడిరి. అటుపిమ్మట ఆఫ్రికాలో అక్షసేనలు పటాపంచలు చేయబడినవి. ఇక యూరోపు ఖండంమీదకు దండయాత్ర సాగించే విషయమై ప్లానులు తయారుచేయవలసియున్నది.

అటుపిమ్మట శత్రువు చేమరతుగా శరణు జొచ్చునట్లుగా చేయవలెను.

డా. బెనిసుగారి రాక

జెక్కు ప్రెసిడెంటగు డాక్టరుబెనిసుగారు వాషింగటను నగరం నేడు విచ్చేసిరి. ప్రెసిడెంటు రూజువెల్టుగారితో మాట్లాడుచున్నారు. యుద్ధానంతర సమస్యలను చర్చించుచున్నారు. రష్యాతో సామాజికమైత్రి సాధ్యమగునవనే విషయమై మాట్లాడుచున్నారు. అయిరోపాఖండ రాజ్యాల సమాఖ్య నేర్పాటుచేయు విషయమైకూడా వీరు చర్చించుచున్నారు.

రష్యాతో జెకోస్లోవేకియా స్నేహభావమును కలిగియున్నది. ఈ స్నేహభావమును గూర్చి ఏర్పడిన అనుమానములను తొలగించుగారు తొలగించుచున్నారు. వాషింగటను నగరంలో ఉన్న జెకోస్లోవేకియను ప్రభుత్వ ప్రతినిధికి రాయబారి హోదా యివ్వబడెను.

డా॥ బెనెస్ గారు అమెరికా విదేశాంగ కార్యదర్శియగు కార్డెలుహల్లు గారితో కూడా మాట్లాడెదరు. అమెరికాలోని జెకో ప్రభుత్వ ప్రతినిధియగు లూడిమీరు హర్బాను గారు డా॥ బెనెస్ గారిని స్టేజీమీదకు కలిసికొనెను.

డా॥ బెనెస్ గారు యుద్ధారంభమైనదాదిగా అమెరికాకు విచ్చేయుటకిదియే మొదటి పర్యాయము. అందువల్ల అమెరికా సం॥ రాలలో 15 రోజులుంటారు. కెనడాలో 7 రోజులుంటారు. వీరు మాస్కో నగరానికి కూడా యీసంగిలో పోదలచియున్నారు. కెనడాలో అచటి గవర్నరు జనరలు అను ఆడ్లోను ప్రభువుకు అతిథిగా వుంటారు.

అమెరికా పార్లమెంటులో చర్చిలు ఉపన్యాసం

అమెరికా శాసనసభల రెంటియొక్క జాయింటు సమావేశంలో తిరిగి చర్చిలు ఒకసారి ప్రసంగించవచ్చును. చర్చిలుగారి ఉపన్యాసం వినవలెనని అమెరికను శాసనసభ్యులు చాలా కుతూహలంతో ఉన్నారు.

కెనడా ప్రధానికూడా పాల్గొనును

అట్టావా, మే 12:—

కెనడా ప్రధాని మెకంజీకింగు గారు వచ్చే వారంలో వాషింగ్టను నగరానికి వెళ్లి రూజువెల్టు-చర్చిలు సంభాషణలయందు పాల్గొనెదరు. ఈవిషయమును కెనడాలోని కామన్సుసభలో మెకంజీకింగుగారే చెప్పిరి.

పాకిస్థాన్ సమస్యా పరిష్కారం

ప్రథమ కర్తవ్యము

డాక్టరు అంబేద్కరు సూచనలు

బొంబాయి, మే 12:—

పత్రికాప్రతినిధులతో ముచ్చటించుచు ఇండియా ప్రభుత్వమునందలి కార్మికశాఖ మంత్రియగు డా॥ అంబేడ్కారు ప్రస్తుత రాజకీయ ప్రతిష్టంభనము తొలగించుటకొక సూచన గావించిరి.

మొదట పరిష్కరింపవలసిన సమస్య

మొదట పరిష్కరింపవలసిన సమస్యగా నిప్పుడు పాకిస్థాను సమస్యను పరిగణింపవలెను. అన్నిటికంటే మొదట పరిష్కరింప బడవలసిన ఈ సమస్య ఆటోయిటో తేలినగాని భారతరాజ్యాంగ నిర్మాణము నకై చర్య గైకొనవీలులేదు.

ప్రజలు నిర్ణయింపవలసి యున్నది

ఈ సమస్యా పరిష్కారమునకై యింతవరకు మనము గాంధి, జిన్నా మున్నగు నాయకులపై ఆధారపడియుంటిమి. కాని వారు ఒప్పందికపు రాజాలకపోయిరి. ఈ సమస్యపై ప్రజలే నిర్ణయము గావింపవలసిన సమయము వచ్చినది. ఈసమస్యను బ్రిటిషుప్రభుత్వమువారు పరిష్కరింపజాలరు. పరిష్కరింపవలసినదని కోరుటయు సమంజసముకాదు. పాకిస్థాను సమస్య స్వయం నిర్ణయాధికారమునకు సంబంధించిన విషయమగుటచేతను, ఇందువల్ల లాభనష్టములుపొందు ప్రజలే నిర్ణయము చేయుదగియుండుటచేతను, బ్రిటిషు ప్రభుత్వమువారు నిర్ణయము గావించుట న్యాయముగూడ కాదు. ఈ విషయమును అంగీకరించుచో ఇండియన్ కాన్‌స్టిట్యూయన్సీ ప్రతినిధులు ప్రావిన్సు అనుట ఒకశాసనమును బ్రిటిషు పార్లమెంటువారు గావింపవలెను. ఈ శాసనములో ఈ క్రింది విషయములను నిర్ణయించుటకు వీలుకలుగుట అవసరమగును:

(1) మహమ్మదీయులు అత్యధికముగా నున్న ప్రాంతములను తక్కిన భారతదేశమునుండి వేరుపరుప గోరుచున్నారా యను విషయమును నిరయించుటకు 'రిఫరెండము' ద్వారా ప్రత్యేకముగా పాకిస్థాను ప్రాంతముల మహమ్మదీయ జనాభిప్రాయమును కనుగొనుట.

(2) పాకిస్థానులోనికి వెళ్లగోరుచున్నారా లేక హిందూస్థానులోనే యుండగోరుచున్నారా యను విషయమును కనుగొనుటకై మహమ్మదీయులు అత్యధికముగానున్న ప్రాంతములయందలి మహమ్మదీయేతరుల అభిప్రాయమును ప్రత్యేకముగా కనుగొనుట.

(3) పాకిస్థానులో చేరకుండుటకు మహమ్మదీయేతరులలో నత్యధిక సంఖ్యాకులు నిర్ణయించుచో మహమ్మదీయులు అత్యధిక సంఖ్యాకులుగా నున్న జిల్లాలనుండి మహమ్మదీయేతరు లత్యధిక సంఖ్యాకులుగా నున్న జిల్లాలను వేరుచేయుటకై ఒక బౌండరీ కమిషను నేర్పరుపవలెను.

బౌండరీస్ కమిషను

మహమ్మదీయు లత్యధికముగా నున్న జిల్లాలేవో తెలుపు పట్టికను బౌండరీ కమిషనువారు తయారుచేయవలెను. వీనిని 'మెహ్యాల్టు జిల్లాలు, అని పిలువవలెను. ఈపని జరిగిన తరువాత ఈ క్రిందివానిలో నేదోఒక దానిని రిఫరెండము ద్వారా (సార్వజనికవోటింగు) మహమ్మదీయులు నిర్ణయించుకొనుట కనుమతింపవలెను. (1) 10 సంవత్సరములవరకు

(4 పేజి చూడుడు)

బాల్కన్ రక్షణకు రామెల

జర్మని సన్నాహములు

కెయిరో, మే 12:—

యూరోపువైపు మిత్రమండలి సేనలు దండెత్తుదను భయముతో జర్మనులు కార్యవంతులు జరుపుచున్నారు.

యూరోపు ఆగ్నేయభాగమున బాల్కను దేశములలో మిత్రమండలి సేనలు ప్రవేశించిన నిరోధించు నిమిత్తం ఆ దేశములలోని జర్మను సేనలకు రామెలుగారిని సర్వసేనానిగా హిట్లరు నియమించినట్లు ఇక్కడ తెలిసినది. రామెలుగారు మొన్నటివరకు ట్యూనీసియాలో జర్మను సర్వసేనానిగా నుండిరి. ఏప్రిలు నెల మధ్యలో వీరు క్రీటుద్వీపమునకు పోయి అచ్చటి జర్మనుసేనానితో మాట్లాడిరి.

బల్గేరియానుండి జర్మను పౌరజనము ఖాళీ

లండను, మే 12:—

బాల్కను దేశములలో ఒకటగు బల్గేరియా నుండి జర్మను పౌరులు జర్మను అధికారుల ఆనతిపైన జర్మనీకి వచ్చివేయుచున్నారు.

హాలెండు విద్యార్థులకు బెదిరింపు

హాలెండులో జర్మను అధికారులపట్ల వినయ విధేయతలు ప్రకటించుచు పత్రములలో సంతకము చేయని విద్యార్థుల నందరినీ జర్మనీకి తీసికొనిపోయి యుద్ధపరిశ్రమలలో నిర్బంధముగా పనిచేయించుకొందురని క్రొత్త ఉత్తరువు వెలువడెను. హాలెండు విద్యార్థులలో నూటికి 80 మంది పత్రములలో సంతకముచేయుట కంగీకరింపరని లండనులోనున్న స్వతంత్ర హాలెండు ప్రభుత్వాధికారులు చెప్పిరి.

నార్వేలో 3 లక్షల జర్మనుసేన

నార్వేపై బ్రిటిషువారు దండయాత్ర సాగింతురను భయముతో జర్మనీ అచ్చట 2 లక్షలసేనను ఉంచినది. నార్వేదేశీయులలో నూటికి 98 మంది బ్రిటిషు పక్షము చేరుదురని తెలిసి వారిని ఎంత మాత్రము నమ్ముటలేదు. కోస్తాప్రాంతములో వారున్నచో బ్రిటిషుసేన అచ్చటదిగుటకు వారు తోడ్పడుదురను అనుమానముచేత కోస్తా ప్రాంతమున నార్వేదేశీయు డొక్కడైనను లేకుండ చేసినది.

బెల్జియములో తిరుగుబాటు నేరములకు గాను 8 మందికి మరణశిక్ష విధింపబడెను.

ఫ్రాన్సుకోస్తా-ఇటాలియను ఆక్రమణము

ఫ్రాన్సు మధ్యధరా సముద్రపు కోస్తాను పావాయిని ఇటలీ ఆక్రమించుకొన్నట్లు మొరాక్కో రేడియో తెలిపెను. ఉత్తరాఫ్రికాలో తన సామ్రాజ్యమును పోగొట్టుకొని ఇటలీ ఈ విధముగా పరిహారము పొందియైనను తన కష్టమును మరచి జర్మనీ పక్షమున యుద్ధములో ఉత్సాహముగా పాల్గొనుట జర్మనీకి లాభకరము.

సిసిలీపై మిత్రవిమానదాడి

కాటానియా రేవుపై బాంబులు

వాలెట్టా (మాల్టా) మే 12:—

మాల్టాదీవినుంచి అమెరికనువిమానాలున్ను బ్రిటిషువిమానాలున్ను సిసిలీపైకి దాడి జరపెలెను. ఇటలీ దక్షిణభాగంమీదకు కూడా దాడి జరపెలెను. 3 రైలుబళ్లమీదను, ఒక రైలుస్టేషను మీదను మిత్రవిమానాలు మరఫిరంగులతో కాల్చెను.

సిసిలీలోని పోర్టోపెడూలు నగరంమీద బాంబులు వేయబడెను. రైలుస్టేషనుకు పశ్చిమపువుకు మధ్య బాంబులు పడెను.

కాటానియా రేవుమీద నిన్న కట్టపగలు బాంబులు వేయబడెను. 3 నౌకలమీద నూటికి నాలుగు బాంబులు తగిలెను. ఒక నౌక బద్దలయ్యెను. మరొకటి తగులబడెను.

సిసిలీలోని మర్సాలా, ట్రపానీ, పాంటిలేరియామీద బాంబులు వేయబడెను. మర్సాలలో చాలా నష్టంకలిగెను. కటానియా మీద వెరశి 2½ లక్షల పౌనుల బాంబులు వేయబడెను. శత్రువుల తిరస్కరణ నాయిలు నౌక బాంబుదెబ్బకు బద్దలైనది.

ఇటలీపద్ద ఏషియను సముద్రంలో రెండు శత్రునౌకలు కన్పించగా వానిమీద బాంబులు వేయబడెను. ఒకనౌక తగులబడెను రెండవనౌకను నావికులు విడిచిపెట్టి పారిపోయిరి.

ఇటలీలో సంచలనం

సిసిలీవాసులకు మిత్రమండలి హెచ్చరిక ప్రకటించుటతోనే ఇటలీ దక్షిణ అగ్రమున కొలాబ్రియాలో, యుద్ధము సమీపించుచున్న దనుటకు సూచనగా ఎమర్జెన్సీ ఉత్తరువు అమలు జరిగినది.

వెసూవియసు అగ్నిపర్వతం-బ్రిటిషు వైమానికుల ఆలోచనలు

ఇటలీలో వెసూవియసు అగ్నిపర్వతమును బాంబులువేసి బ్రద్దలుచేసిన మంచి ఫలితములు కలుగునా అని బ్రిటిషు వైమానిక నిపుణులు శాస్త్రజ్ఞులతో కలసి ఆలోచించుచున్నారు.

స్వీడెను - జర్మనీ తగాదా

జర్మనీకి అవతలనున్న దేశములకు పోవుటకు స్వీడెను వానులకు జర్మనులు సరిగా అనుమతిపత్రము లొసగుటలేదు. స్వీడెను మంత్రి ఇందుకు చాలాసార్లు తన అసమ్మతి తెలియజేసెను.

అమ్మకం

రాజమండ్రి, దానవాయిపేట మెయిన్ రోడ్డుమీద, విశాలమైన, సుందరమైన, అన్ని సౌకర్యములుగల పేడ అమ్మకమునకు కలదు. రమారమి రు. 25,000. వివరములకు, తీరసూత్రం, రాజమండ్రి.

కావలెను

మద్రాసు రాజధానిలోని ప్రతిజిల్లాకు చారాకట్టుమైన మరతులపై పనిచేయుటకు ఏజన్సీ లేదా స్పెర్లు కావలెను. వివరాలకు సెక్రటరీ, ది ఇండియన్ ప్రోగ్రెసివ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్, పూనా 2.

శంకర్ బ్రాండ్ అన్నిరకాల నాణ్యమైన 'టీ'లకు, చిల్లర, టోకు వ్యాపారము కాన్వాసుచేయుటకు, పలుకుబడి గల ప్రతినిధులు కావలెను. 'టీ' వ్యాపారంలో అనుభవంగలవారు మాత్రమే దరఖాస్తు పెట్టుకొనవలెను.

వి. టి. శంకర్, టీ మర్చెంటు, మెట్టుపాలయం, నీలగిరీస్.

పెండర్లు

మద్రాసు ఆండ్ సదరన్ మహారాట రైల్వే కంపెనీ, లిమిటెడ్.
(ఇంగ్లండులో స్థాపితము)

మద్రాసు సెంట్రల్ స్టేషనులో సైకిల్ స్టాండు వద్ద రుసుము వసూలుచేసికొనుటకు పెండర్లు

మద్రాసు సెంట్రలు స్టేషనులో సైకిల్ స్టాండువద్ద 1943 జూన్ 1వ తేదీ లగాయతు 1944 మే 31 వరకు ఒక సంవత్సరము, రుసుములు వసూలు చేసికొనుటకు, 1943 మే 17వ తేదీ సోమవారము మ॥ 12 గంటలవరకు పార్కుటౌన్‌లో ఎం. ఆండ్ ఎస్. ఎం. రైల్వే, చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంటుచే సీల్డుటెండర్లు తీసికొనబడును. టెండరు కవర్లమీద "సెంట్రల్ స్టేషన్ వద్ద సైకిల్ స్టాండుకు టెండర్లు" అని వ్రాయవలెను.

2. రోజుకు సైకిలు 1-కి రు 0-0-6 కంటె యెక్కువ వసూలు చేయరూడదు.

3. ఎక్కువ టెండరును గాని మరియే యితర టెండరును గాని అంగీకరింపవలసిన బాధ్యత కంపెనీవారికి లేదు.

4. టెండరు ఫారము, మరతులు, మద్రాసులోని చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంటు, డిస్ట్రిక్టు ట్రాన్స్‌పోర్టేషన్ సూపరింటెండెంటు, ట్రాఫిక్, మరియు స్టేషన్ సూపరింటెండెంటు వద్ద దొరకును.

EARN MONEY

DO YOU WISH TO EARN good income independently? Then read Technical Encyclopedia of India. Brand new book useful for every man engaged in business or wishing to start his own business, best and cheapest encyclopedia and reference book published in India, filled to the brim with solid matter. Nearly 5000 tested Formulas disclosed. All the world trades, home industries, professions thoroughly discussed in details.

Brief contents:--Manufacturing 50 different cements, bleaching and dyeing, soap making, Electroplating, candles, glass making, 150 house-hold articles, Vinegar making, phenyle and other disinfectants, polishes and lubricants. Scented oils and toilet preparations. Inks, office appliances, toy making, 100 famous patent medicines, 200 pharmaceutical preparations. 60 laboratory receipes, imitation articles making, oil refining, wealth from waste fruit canning and preserving. Agriculture and many other Industries, and paying professions, nearly 500 pages. Full satisfaction or money back. Price Rs. 5/- plus postage. M (3-82)

COMMERCIAL SYNDICATE,
No. 8, Chowk Mati, LAHORE.

శగలను రామబాణం
మనోహరి జీవిని
ఎరుపు, తెలుపు, పసుపు మొదలగు అందమైన రంగులు, స్త్రీల కనుగుడ్డ్యాగులకు, నేత్రవ్యాధులకు నజ్రాసానము.
వీలా 1-కి రు. 1-8-0. అంతపానమునకు చందని అత్తరు వీలా ఆ. 8/- వి. పి. అ. 7
వి. శి. ఏ. అండు కంపెనీ,
ఆయుర్వేదసమాజం పెరిదేపి, నెల్లూరుజిల్లా.

గంటలపంచాంగం

స్వభానుసం॥ వైశాఖ శు॥ దశమి
1943 సం॥ మే 14 శుక్రవారం
శు॥ దశమి తె 5-24 పుష్య రా 10-27 శేష నక్షత్రం ఉ 6-52 కు.
శు॥ ఏకాదశి మే 15 శనివారం
శు॥ ఏకాదశి తె 6-7 ఉత్త రా 11-58 శేష నక్షత్రం ఉ 7-49 కు.

ఆంధ్రపత్రిక

స్వభానుసం॥ వైశాఖ శు॥ నవమి
గురువారము

క్రిమినలు గుంపుల శాసనసవరణ

ప్రస్తుత మీ రాష్ట్రమునందమలునందున్న క్రిమినలు గుంపుల శాసనము న్యాయసూత్రములకు విరుద్ధమైనదనియు, అమానుషమైనదనియు పలువురచే ఖండింపబడినదిగా ఈ శాసనముక్రింద అధికారులు ఒక గుంపునందు గాని, సంఘమునందు గాని నేరము లొనర్చు స్వభావము గలవారు పలువురుండిరని తోచినపుడు, ఆ గుంపు సంఘము గూడ నేరస్థుల గుంపు అని ప్రకటించి వారి స్వాతంత్ర్యము నరికట్టి పుత్రరువుల గావింపవచ్చును. వారు నిజముగ నేరము నొనర్చిరా లేదా యను ప్రసక్తియే యుండదు. నేర మొనర్చినను ఒనర్చకపోయినను గూడ ఆ సంఘమున పుట్టిన ప్రతివ్యక్తియు గూడ పోలీసు అధికారుల నిఘాకు గురి కావలసినదే. కొందరి నేరమునకుగాను, సంఘమునం దితరు లందరి నీ విధముగ నేరస్థులుగ పరిగణించి నింద్యముగ జూచుట యా వారిని హీనమగు నుత్తరువులకు గురిచేయుటయు అక్రమమని, పలువురు న్యాయమూర్తులు గూడ ఆక్షేపించి, ఇట్టి శాసనమును రద్దుజేయుటవసరమని హెచ్చరించి యుండిరి.

మదరాసు ప్రభుత్వము వారట్టి చట్టమును పూర్తిగ రద్దుచేయుటకు బదులు, అచ్చటచట కొన్ని మార్పుల మాత్రము గావించుట కిష్టపడక సవరణచట్టమును ప్రకటించుట విచిత్రముగ నున్నది. ఈ సవరణలు, ప్రస్తుతమున్న కఠిన నియమముల కొంతవరకు సడలించుచున్న విషయము నిజమే. వీనిలో 3-వ క్లాజు, "క్రిమినలు" గుంపు అను పదమునకు బదులు "ప్రకటింపబడిన" గుంపు అను పదము నుపయోగించుచున్నది. దీనివలన గుంపు వారందరిపైనను "నేరస్థు"లను ముద్రతప్పును. కాని వారిదివరకు వలెనే, ఆత్మగౌరవ హీన మగు నియమములకు గురిచేయబడు చున్నంతవరకు—పేరు మార్పువలన వారికి గలుగు ప్రయోజన మెద్దియు నుండదు. చట్టమునందలి 3-వ కొత్త సెక్షను క్రింద, ఈ శాసనమును ఏ సంఘమునకు గాని గుంపునకు గాని వర్తింప చేయదలచినపుడు, ఆ క్షేపణ లున్నచో దెలుపుకొనుటకు వారి కవకాశ మొసగుచున్నది. ఇంతవర కిట్టి అవకాశము గూడ ఒసగక, అధికారులు తమంతదాముగనే వర్తింప జేయుచుండిరి. అధికారుల ప్రకటనచే బాధితులగు వారి కిట్టి అవకాశ మొసగుటవలన ఈ మార్పు కొంతవరకు అభివృద్ధినే సూచించుచున్నదను విషయము నిజమే. కాని, ఆ గుంపులలో నేర స్వభావులు గాని వారు మినహాయింప బడుట కెట్టి ఏర్పాటును కనుపింపదు. అందుచే, నీ సవరణ వలన, అసలీ శాసనమునకు గల ప్రధాన మగు ఆక్షేపణలను తొలగింపదు. వారి సంఘమున నేరస్తులు పెక్కుమంది గలరని తోచుచో అధికారులు, సంఘమునందందరికిని గూడ నీ శాసనమును వర్తింప చేయవచ్చును. అట్టిచో, నీసవరణవలన గల్గు ఫలిత మత్యల్పముగ మాత్రమే యుండును.

ఇంతవరకీ శాసనము క్రింద నేర్పరుప బడుచున్న పోలీసు సంఘవలన, గుంపుల స్వభావము నంచెట్టి మార్పును గనుపింపదు. అంతియగాక దీనివలన, చాలమంది తప్పించుకొనిపోయి నేరములకు దొరకొనునటుల చేయుచున్న దని గూడ అధికారులే అంగీకరించు చున్నారు. అందుచే ఒకమారీ శాసనముక్రింద చేర్పబడిన సంఘమునందలి వ్యక్తులు తమ జీవితముల సంస్కరించుకొని సరియగు పౌర జీవితమును గడపుటయే కష్టమగుచున్నది. ఇట్టి స్థితిలో, ప్రభుత్వము వారు సాముదాయకముగా వర్తించు నీ శాసనమును రద్దు చేసి, అవసరమగుచోని దలి పోలీసు సంఘ ఏర్పాటులను, నేరస్తులుగ ఋజువైనవ్యక్తుల సందర్భమున మాత్రమే వర్తింపజేసిన నింత యాక్షేపణ యుండెడిది గాదు. ప్రభుత్వమువారి కిట్టి అధికారము కొంతవర కిదివరకే గలదు. అది చాలనియెడల ఈ వారము ప్రకటింపబడిన "స్వభావసిద్ధముగ నేరము లొనర్చుచుండు వారిచట్ట" ముపయోగించును. ఈ చట్టము క్రింద ప్రభుత్వమువారు మూడు సాలుల పెద్దనేరము లొనర్చిన వారికి క్రిమినలు గుంపుల శాసనము నందలి విధి నిషేధములు నమలు జరుపుటకు అధికారముల నైకొన దలచిరి. అవసరమగుచో, గుంపులయందలి నేరస్తులగు వ్యక్తులపై నీ చట్టముక్రింద చర్య నైకొనవచ్చును. అటుల గాక, ఈ శాసనము గూడ వుండవలెననియే ప్రభుత్వమువారు భావించు నెడల, ఏదో యొక ప్రదేశమున స్థిర నివాసముల నేర్పరుచుకొని జీవితము గడపు సంఘమువారిని, శాసనము నుండి మినహాయించి, భైక్షుకవృత్తిలో దేశాటన మొనర్చుచుండు అటవిక జాతుల సందర్భమున మాత్రమే అమలు జరుపుచుండవలెను. స్థిర నివాసములు గలవారు, ఏదో యొక వృత్తి ననుసరించి, జీవనాధారముల నేర్పరుచుకొని యుందురు. అందుచే వీరికి నేరముల నొనర్పవలసిన అవసర ముండదు, వీరిలో కొందరెప్పుడైన నేరము లొనర్చినయెడల ఇతర నేరస్థులతో సరిసమానము గనే పరిగణించి చర్య దీసుకొనవలెనే గాని, వారు ప్రత్యేకముగ నొక సంఘమున జనించినవారను కారణముచే, విచక్షణను గావింపరాదు.

రష్యాకు అమెరికా సహాయులు

విమానాలు టాంకులు యెక్కువగానే పంపబడును

వాషింగ్టన్, మే 12:—

అమెరికా ప్రభుత్వం తాలూకు అరువు కవులు వ్యవహారశాఖాధికారులు నేడు ఇట్లు తెలియజేసిరి:—

అమెరికానుండి యెక్కువ ఆహారవస్తువులున్నూ, యంత్రాగారములకు కావలసిన సామగ్రియున్నూ, సైన్యములకు కావలసిన పరికరములున్నూ కావలెనని రష్యా కోరుచున్నది.

ఇదివరకు సామగ్రులను రవాణా చేయుటకు నావలు సమృద్ధిగా లేనందున ఆయుధములను మాత్రమే ముందుగా రష్యాకు పంపడమయ్యెను. కాని, యిప్పుడు ఎక్కువ వర్తకనావలు లభించుచున్నవి.

అవిన్నీగాక, విమానాలున్నూ టాంకులున్నూ రష్యాకు ఇదివరకువలెనే సమృద్ధిగా పంపబడుచుండును.

రష్యాయుద్ధం:

నవరాసిస్కు రక్షణలను రషియనులు భేదించిరి

జర్మనులకుకొత్త విమానములు

మాస్కో, మే 12:—

కాకసస్‌లో, క్యూబాను ప్రదేశములో నవరాసిస్కు పట్టణముయొక్క వెలుపలి రక్షణలను భేదించి రషియనులు తీవ్ర యుద్ధమొనరించుచున్నారు. ఈ పట్టణము సిమెంటు పరిక్రమల కాలనాలమగులచే సిమెంటుతో ఈ రక్షణలను జర్మనులు చాలా బలముగా నిర్మించిరి. కాని సోవియటు ఫిరంగులు గుండ్లపైన గుండ్లు వ్రేల్చి వీటిలో కన్నములుచేయగా ఆ కన్నములుండ అక్కడకక్కడ కొంత రషియనుసేన ప్రవేశింపగలిగెను.

క్రొత్త జర్మను విమానాల రాక

జర్మను లిచ్చటికి క్రొత్తగా కొన్ని విమానములను తెప్పించుకొనిరి. ఐనప్పటికిని సోవియటు విమానముల సంఖ్యయే అధికముగానున్నది. నవరాసిస్కు పట్టణ ఆక్రమణము చాలాశ్రమ సాధ్యమైన కార్యము. ఫిరంగులతోపాటు సోవియటు విమానములు వేయు బాంబులుకూడ శత్రురక్షణ స్థానములను నాశనముగావించి సోవియటు పురోగమనమునకు దారి ఏర్పరచుచున్నవి.

సోవియటు విమానదాడులు

సోవియటు విమానములు బ్రియాన్స్కు క్రాస్నోగ్రాడ్‌లో జోవయాకొరొచా నీప్రోపెట్రోవిస్కులమీద మంగళవారము నాడు భీమణముగా దాడిగావించగా విశేష నష్టము కలిగెను. ఇవి శత్రువు తన బలములను యుద్ధసామగ్రిని ఉంచిన కేంద్రములు.

ఇతర రంగములు

స్మాలెన్స్కు రంగంలో ఒకచోట తమ స్థావరములలో జొరబడవలచిన జర్మనులను రషియనులు మరలించిరి.

లెనిన్గ్రాదు రంగమున వాల్గాపు ప్రదేశమున రెండు కంపెనీల జర్మనుసేన రూపుమాసెను.

బ్రిటిషువారి యుద్ధానంతర ద్రవ్యనూరక విధానం

నిల్వబంగారం ఖజానాబట్టి వ్యాపారపరపతి నిర్ణయింపబడరాదు

వెస్టుమినిస్టరు, మే 12:—

నేడు కామన్సుసభలో బ్రిటిషు ఖజానా మంత్రి సర్ కింగ్స్‌లీవుడ్ గారిట్లు చెప్పిరి.

యుద్ధానంతరం అంతర్జాతీయ వ్యాపారం వృద్ధిపొంది అన్ని దేశాలు సుఖితంగా ఉండాలి. కాని వ్యాపారంలో అంతర్జాతీయ ద్రవ్యనూరక ప్రమాణం ఒకటి ఉండాలి. యీ ద్రవ్య నూరకమునకు ఒక సువర్ణ ప్రమాణం ఉండాలి. కాని ఏ దేశానికి ఎంత ఎక్కువ బంగారం నిల్వఉంటే ఆ దేశానికి అంత పరపతి వ్యాపారంలో ఉండాలి, అనే సూత్రం మంచిదికాదు. ఇండియాగవర్నమెంటుతోను ఇతర అధినివేశ రాజ్యాలతోను యీ విషయమై సంప్రతింపులు జరిగినవి. బ్రిటిషు పౌండు ద్రవ్యమానాన్ని ప్రమాణంగా స్వీకరించే రాజ్యాలు కొన్ని ఉన్నాయి. వాటితో సంప్రతింపులు ఇప్పుడు జరుగుచున్నవి. అన్ని రాజ్యాల ఖజానా మంత్రులున్నూ సమావేశమై చర్చించి యుద్ధానంతర ద్రవ్యనూరక పద్ధతి నూచింపబడెనే గాని స్థిరసిద్ధాంతంగా సూత్రీకరింపబడలేదు.

అమెరికాలో అంతర్జాతీయ వర్తక పత్రములు

వాషింగటను, మే 12:—

అమెరికాప్రభుత్వం ఏదైనా అంతర్జాతీయ వర్తకపత్రపు ముసాయిదాను తయారు చేసినచో తయారుచేసిన 40 దినాలలో అట్టి పత్రమును కాంగ్రెసు సభవారు రద్దుచేయుటకు అధికారం కలిగియుండవలెనే తీర్మానము దిగువసభలో ఓడిపోయెను. అమెరికావారు అంతర్జాతీయ ఒడంబడికలను రద్దుచేసికొనుచూ ఇతర రాజ్యాలతో ప్రమేయం ప్రసక్తి కదలుకొని ధోరణిలో ఉన్నారనే సూచనలు మన ప్రవర్తనలో కల్పించరాదని సభాధ్యక్షుడు రేబర్న్ గారు చెప్పిరి. ఆ ప్రబోధ ఫలితం—తీర్మాన ప్రతికూలురు 163, అనుకూలురు 110 మంది మాత్రమే.

వర్తక పత్రముల గడువు పెంపు

అమెరికావారి అంతర్జాతీయ వర్తకపత్రములను వేనికైనా వాయిదా గడువు 2 సంవత్సరములవరకు తిరిగి హెచ్చించవచ్చును. అనేతీర్మానం నేడుప్రజాప్రతినిధుల సభలో ఆమోదింపబడెను. అనుకూలురు 196 ప్రతికూలురు 193 మాత్రమే.

వసిఫికు రంగము:

మూబోవద్ద పోరాటం

సాలమను దీవులలో జపాను స్థావరముపై దాడి

వాషింగటన్, మే 12:—

సాలమను దీవులలోని జపానువారి ముఖ్యాశ్రయములమీద మే 11 తేదీని అమెరికనువిమానాలు దాడిజరిపెను. కాహిలీ మీదను(బోగెను విల్లా దీవిలోనిని) ఫార్టులాండు దీవిమీదను, సెయింటు ఇసా, బెలుదివిపద్ద రేకటా సముద్రతీరమునుమీదను బాంబులు వేయబడెను. మరఫిరంగులు అచటినావలపై కాల్చబడెను.

అమెరికనువిమానాలు భద్రంగా తిరిగి వచ్చెను.

మూబోవద్ద తిరిగి పోరాటము

న్యూగినీలోని మూబోవద్ద తిరిగి పోరాటం ప్రారంభించింది. పాలామువా జపానువారిపశ్రయమందే వుంది. దాని ఆగ్నేయంగా 20 మైళ్లలో యూబో ఉంది.

ప్రెన్చుహిత్ ప్రాంతంలో సంఘర్షణలు జరుగుచున్నది. ఈ పోరాటంలో శత్రుసైనికులు చాలామంది మరణించిరి.

న్యూబ్రిటనుదీవిలోని వూనాకనాతమీద అమెరికనువిమానాలు చాలా తీవ్రమైనదాడి జరిపెను.

యూబోవద్ద విక్టర్స్ కొండలవద్ద చిన్న జట్టుగా జపానుసైనికులు ముందుకు వచ్చిరి. జపానుసైనికులు పార్శ్వవ్యూహంగా పోవలెనని చాలా ఎక్కువమంది సైనికులను తీసికొనివచ్చిరి. దాడి, ఎదురుదాడి యిచట అనుదినం జరుగుచున్నది. జపానుసైనికులు మాత్రం చాలా దెబ్బతిని నష్టపడిరి.

శత్రు జలాంతర్గాముల విధ్వంసం

లండను, మే 12:—

ఇంగ్లాండునుండి పశ్చిమంగా అట్లాంటికుసముద్రంలో బ్రిటిషునావల ముఠా యొకటి గత ఏప్రిలుమాసాంతమున కొన్ని యుద్ధనావల కాపలాతో బయలుదేరిపోయెను.

త్రోవలో కొన్ని జర్మను జలాంతర్గాములు యీనావల ముఠాను ఎదిరించి ముట్టడించెను. మేనెల 1 తేదిని పెద్ద తుపాను గాలి వీచెను. మూడురోజులకు ఆ తుపాను గాలి తగ్గెను. మేనెల 4, 5, 6 తేదీలయందు మన కాపలా యుద్ధనావలు జర్మను జలాంతర్గాములపై పోరాటం సాగించెను. 8 రోజులు యీపోరాటం సాగించెను. 4 జర్మను జలాంతర్గాములు నాశనం చేయబడెను. 4 బహుశః నాశనమై యుండగలవు. రెండు బహుశః నాశనమై యుండగలవు. నావలముఠాలో కొంత నష్టమైనది కాని, ఆ కాన్వాయిలోని వర్తకనావలు చాలావరకు సురక్షితంగానే చేరవలసినచోటు చేరెను.

ఈ కాన్వాయిపెంట బ్రిటిషు యుద్ధనావలు నడచెను కెనడా విమానదళం కూడా నడచెను.

ద. ఆఫ్రికా భారతీయుల నిషేధశాసనము

మారిట్జుబర్గు, మే 12:—

ద. ఆఫ్రికాప్రభుత్వములో మంత్రియు, డొమినియనుపార్టీ లీడరునగు స్ట్రాల్డుగారు మంగళవారమునాడిచ్చట ఉపన్యసించుచు యిట్లు చెప్పిరి:—

దక్షిణ ఆఫ్రికాయందలి ఐరోపీయులకును భారతీయులకును అనుకూలభావము కలుగజేయుటకును రెండు సంఘములవారికిని దౌర్జన్యయుతమగు సంఘర్షణలు జరుగకుండ చేయుటకును భారతీయుల నిషేధశాసన మవసరమయ్యెను. యూనియనులో భారతీయులు చాలా విశేషముగా ప్రవేశించిరి. చర్యగైకొనకనిచో యింకను యెక్కువగా ప్రవేశించి యుండెడివారు. భారతీయుల ప్రవేశమును నిరోధింపనిచో లేదా ఆపనిలో రెండు జాతులవారు బలప్రయోగమునకు గడంగుట తప్పని సరియయ్యెడిది.

కిస్కా, అట్టు దీవులనుండి జపానువారిని తొలగించాలి

వాషింగటను, మే 12:—

అలూషియను దీవులలోని కిస్కా దీవిలోనుంచి అట్టూదీవిలోనుంచి జపానువారిని తొలగించుటకు అమెరికా ప్రభుత్వం పూనుకొనగలదు. అందువల్ల కురైల్సుదీవులమీదకు అమెరికావారు దండెత్తి వాటిని ఆక్రమించి అక్కడనుండి జపానుమీదకు విమానదాడులను సాగించగలరు. 4 వేల మైళ్లు ఏకధాటిని పోగల అమెరికను స్థావలు బాంబుల విమానాలు అందుకు తగినవి కలవు. అవి అక్కడనుంచి బయలుదేరి టోకియోమీద బాంబులు వేసి రాగలవు.

ఇంగ్లండువై జర్మనువిమానదాడి

లండన్, మే 12:—

ఇంగ్లండులోను, యీస్టు యాంగ్లియాలోని రెండుప్రదేశాలమీద గతరాత్రి జర్మనువిమానాలు బాంబులువేసెను. జననష్టం గాని సొత్తునష్టంగాని కలుగలేదు.

ఆ శత్రువిమానాలలో రెండుపడగొట్టబడెను.

ఎమెరికి ఉద్వాసన

లండనుసభలో ప్రసంగాలు

లండన్, మే 12:—

లండనులోని ఇండియా లీగువారు నేడు హాల్ బరన్ హాలులో సభ గావించిరి. ఎల్. సి. వైట్ గారు అధ్యక్షతవహించిరి. అమ్మాల్గమేటెడ్ ఇంజనీర్సు యూనియను అధ్యక్షుడగు హారీఅడమ్సు, శ్రీమతి ఆసాఫ్టాచార్యా సతి, కృష్ణమేనన్ గారలును, పార్లమెంటు సభ్యులగు సారెన్సను, ప్రిట్టు మున్నగు మహాశయులును ఉపన్యసించిరి.

ఎమెరికి స్వస్తి

ఎమెరికి స్వస్తి చెప్పవలెననియు, ద. ఆఫ్రికా భారతీయుల నిషేధశాసనసందర్భమున బ్రిటిషు ప్రభుత్వమువారు జోక్యం కలిగించుకొని, భారతీయులకు న్యాయము జరుగునట్లు చూడవలెననియు, భారతనాయకులతో రాయబారములు ప్రారంభించి, ఫాసిజమును ప్రతిఘటించుటకై భారతీయుల తోడ్పాటు పొందవలెననియు ఉపన్యాసకులు చెప్పిరి.

రాజకీయఖైదీల విడుదల

రాజకీయఖైదీలను విడుదలచేసి భారతదేశమునందలి ప్రతిష్ఠనమును తొలగింపవలెనను తీర్మానము లేక్రగ్రీసుగా నామోదింపబడెను. (ప్రత్యేకవిలేఖరి)

అరకాను యుద్ధం

బర్మావై విమానదాడి

ఢిల్లీ, మే 12:—

అరకానులో మాయూనదిమీద పోవుచున్న పడవలమీద బ్రిటిషు విమానాలున్ను బాంబులువేసెను.

అయిరావతీనదిమీద బేరకు న్నూయెనాంగుయాంగుకున్నూ మధ్యనున్న 50 పడవలమీద బాంబులు వేయబడెను.

మధ్యబర్మాలోని కాంగాను విమానాశ్రయంమీదను మీక్తాలా విమానాశ్రయంమీదను ఆక్యాబు దీవిలోని యాగ్యాంచిను గ్రామంమీదను బాంబులు వేయబడెను.

అమెరికను విమానాలు రంగూనుకు ఆగ్నేయంగా ఉన్న నిరియనువద్ద ఉండే తైలయంత్రాగారములమీద బాంబులు వేసెను.

చిల్లర దాచుట నేరముకాదు

అలహాబాదు హైకోర్టు తీర్పు

అలహాబాదు, మే 12:—

మహారానపూరు స్పెషల్ జడ్జి 1943 సంవత్సరపు రెండవ ఆర్డినెన్సు 8 (బి) సెక్షనుక్రింద పంపిన ఒక కేసులో తీర్పు చెప్పుచు, చిల్లర నాణెములను దాచుట డిఫెన్సు రూల్సు 93 సెక్షను 2 (డి) క్లాసుననుసరించి నేరముకాదని అలహాబాదు హైకోర్టు న్యాయమూర్తి ఇస్మాయేలు గారు నిర్ణయించిరి. సబ్‌క్లాజు (డి) లో సేకరించుట (ఎక్వయిరు) అను మాటయొక్క అర్థమును నిరర్థకముచుచు, నేరము ఋజువుకావలసినచో, ముద్దాయి తన స్వంత ఉపయోగమునకును లేక వర్తకావసరములకును మించి నాణెములు కూడబెట్టినట్లు ప్రత్యక్షప్రమాణములుగాని, అనుమానప్రమాణములుగాని చూపవలసియున్నదని న్యాయమూర్తి చెప్పెను. సబ్‌క్లాజు (బి) క్రింద నాణెములను దాచుట నేరముకాదను వాదమును బలపరుచుటకు యింకా అనేక కారణము లున్నవని గూడ న్యాయమూర్తి చెప్పెను.

ఖాదీసంస్థల ఆస్తులవేలం

కలకత్తా, మే 12:—

బెంగాలులో నాకాహాలీజిల్లా మేజస్ట్రేటు మొన్న యీలాగు వక్క ప్రకటనచేశాడు. బెంగాలు నాకాహాలీజిల్లాలో ఫెనీ పబ్లిసివిజనులోవున్న పరశురాము ఖాదీమండలియున్నూ మున్నిరుఘాటుఖాదీప్రతిష్ఠానమున్ను అక్రమసంఘాలని బెంగాలు దొరతనమువారు కొన్నినెలలకింద ప్రకటించారు. పోలీసువారు వెంటనే యీ రెండు సంస్థలున్ను వున్న యిళ్లకు తాళాలు వేశారు. ఈ యిళ్లలో వున్న చరాస్తినంతను బహిరంగంగా వేలం వేయవలసిందని దొరతనంవారిప్పుడు ఉత్తరువుచేశారు. ఈ వేలం యే తేదీనిజరిగేదిన్ని దొరతనంవారు త్వరలోనే ప్రకటిస్తారు.

బీహారులో ఆర్డినెన్సు అమలు

పాట్నా, మే 12:—

1943 పథ్నాలుగవ ఆర్డినెన్సు బీహారులో చోటానాగపూరు డివిజనులోను సాంథాలు పరగణాల జిల్లాలోను యిప్పుడు అమలులో పెట్టబడును అని బీహారు దొరతనంవారు గెజెటులో ప్రకటించారు.

రాకపోకలు

లేబరు కమీషనరు బ్రిట్లీ గారు రాత్రి బొంబాయినుంచి వచ్చారు.

మేజ. కృష్ణమూర్తిగారు కాలికటనుంచి, ఇ. యం. గాన్ చెంగుళూరునుంచి నిన్న వచ్చారు.

జర్మనీకి సోవియటు ప్రజల అపహరణము

వారిచే చాకిరి చేయించుచున్నారు

మాల్టావు ఆరోపణలు

లండను, మే 12:—

సోవియటు పౌరులను జర్మనీవారు బలవంతముగా జర్మనీ తీసికొనిపోయి బానిసప్రాయులనుగా చూచుచున్నారని తెలుపుచు సోవియటు విదేశాంగమంత్రి మాలటావ్ గారు మిత్రమండలి ప్రభుత్వముల కొక లేఖ పంపినట్లు మాస్కో రేడియో ప్రకటించుచున్నది. ఈ నేరమునకు ఒక్క జర్మను ప్రభుత్వమువారు మాత్రమే గాక జర్మనీలో సోవియటుపౌరులచే బలవంతముగా చాకిరి చేయించుచున్న ప్రయివేటు వ్యక్తులు గూడ బాధ్యులని లేఖ తెలుపుచున్నది.

మాలటావుగారి ఆరోపణలు

జర్మనీవారిపై మాలటావ్ ఈ క్రింది మూడు ఆరోపణలు గావించెను. సోవియటు పౌరులచే జర్మనీలో బలవంతముగా చాకిరి చేయింపవలెనని స్వయముగా జనరల్ గోరింగు గారు ఉత్తరువులు గావించిరి. రష్యాపౌరులను బానిసలుగా చేయుటకు జర్మనీవారు కట్టుదిట్టములు కల సంస్థల నేర్పరిచియున్నారు. పనివారుగాను, సేవకులుగానూ ఉపయోగింపబడుచున్న సోవియటు ప్రజలను క్రూరముగా చూచుచున్నారు. పనిచేయ నిరాకరించు రష్యావారికి ఆహారము లేకుండ చేయవలెననియు, లేదా మరణశిక్ష విధింపవలెననియు రహస్యసభలో గోరింగు ఉత్తరువులు చేసియుండెను.

గాలేటరు సాకేలు చర్మలు

సోవియటుపౌరులచే పనులు చేయించుటకై తరువాత హిట్లరు గాలేటరు సాకేలను చీఫ్ కమిషనుగా నియమించెను. రష్యానుండి నాల్గులక్షలనుండి 5 లక్షలవరకు ఆరోగ్యముగానున్న రష్యనుయువతులను పంపవలసినదిగా హిట్లరు తనకు ఆజ్ఞ నొసంగినట్లు ఈయన ఏప్రిల్ 12 తేదీన రహస్యముగా ఉత్తరువుల జారీచేసెను. ఈ ఉత్తరువును పురస్కరించుకొని జర్మను అధికారులు సోవియటు పౌరులను జర్మనీకి తీసికొనిపోవుట కనేక మార్గము లవలంబించిరి. అన్నము పెట్టెదమను సాకున సోవియటు ప్రజలను రైల్వేస్టేషనులకు తీసికొనిపోయి, బలవంతముగా రైలెక్కించి జర్మనీకి పంపిరి. ప్రతిపల్లెలోను పట్టణములోను యిట్లు జరిగెను పూర్వము 15 నుండి 45 సంవత్సరముల మధ్యవారినే బానిసత్వమునకు పంపుచుండిరి. ఇప్పుడు 12-60 ఏండ్ల మధ్య వయస్సుకలవారిని, జబ్బుగానున్నవారిని పనిచేయలేనివారినిగూడ పంపుచున్నారు. ఇందువల్ల రష్యా కుటుంబజీవనము నాశనమగుచున్నది. జర్మనులకు భయపడి దాగుకొనువారిని వెంటాడి క్రూరముగా హింసించుచున్నారు. సోవియటు పౌరులను జర్మనీ పంపుటలోగూడ అమానుషమగు పద్ధతు లవలంబించుచున్నారు సీలు చేయబడిన ట్రక్కులలో, సోల్జర్లు, పోలీసుల కాపలాక్రింద వారిని పంపుచున్నారు ఈ దుర్మార్గములకు బాధ్యత ఒక్క జర్మను ప్రభుత్వము, అధికారులమీదమాత్రమే గాక జర్మనీలో రష్యాపౌరులచే బలవంతముగా పనిచేయించుకొనుచున్న ప్రైవేటు వ్యక్తులమీద గూడ నున్నది. ఇతరదేశముల వారిని గూడ జర్మనీవారు బలవంతముగా తమ దేశము తీసికొని పోవుచున్నారు. నేరస్థులకు తగిన దండన యొసంగవలెనని రష్యావారితోబాటు, ఇట్టి అత్యాచారములకు గురియైన యితర దేశములవారుగూడ తలచుచున్నారు.

బ్రిటిషుప్రభుత్వము జాగ్రత్తగా విచారించునా?

లండను, మే 12:—

నేరస్థులను దండింపవలెనను సిద్ధాంతమును మిత్రమండలి రాజ్యములన్నియు అంగీకరించి యుండుటచే, మాలటావ్ గారు పంపిన పత్రమును బ్రిటిషు ప్రభుత్వమువారు కడుంగడు జాగ్రత్తగా విచారించవలదని రాయిటరు డిప్లమాటిక్ విలేఖరి వ్రాయుచున్నాడు.

విత్తనములు

మే, జూన్ మాసములలో వేయడానికి ఇండియన్ హరగాయల విత్తనములు, గాలి విత్తనములు 30 ప్యాకెట్ల బాక్సు 1-కి రు. 4/8/-తపాలాఖర్చు 7అ. రాయల్ సీడ్ కంపెనీ, అలమూరు, చెంగుమూరు.

ఉచితము

నెలకు రూ. 775/-లు గణించుకోండి

నెలకు రూ. 775/-లు గణించుకోవాలనే పతూహాలం వుంటే, మా రియల్ ఫ్రెంచిగోల్డు ఏజన్సీని సంపాదించుకోండి. కేవలాల ఫ్రెంచిగోల్డు ఒకజత ఫ్యాన్సీగా జాలు, ఒకజత నెనిపోసులు, కొత్తమోస్తరు ఉంగరాలు రెండు కాంపిలుగా పంపబడును. ఉచితం:—ఆదరణాలు, ఏజన్సీకరణలు గల ఖ్యాతిగల ఉచితం. నేడే వ్రాయండి. A(2-85)
THE ALLIED TRADERS.
(A. P.) P. B. 261, Lahore.

విశాలాంధ్రానికి బళ్లారి మధ్య ప్రదేశము

బళ్లారిలోనే మహాసభ జరుపుట ఉచితం

రాయలసీమ నాయకుని ప్రకటన

బళ్లారి, మే 12:—

ఆంధ్రమహాసభ స్థాయిసంఘ సభ్యులు వై. యస్. హనుమంతరావుగారిట్లు వ్రాయుచున్నారు:—

మిత్రుడగు శ్రీ మల్లెల శ్రీరామమూర్తిగారు యీసారి ఆంధ్రమహాసభను బళ్లారిలోనే జరుపవలయునని తగిన కారణములచే నిరూపించుచు గావించిన ప్రకటనను అభినందించుచు బలపరచుచున్నాను. ఇంతవరకును రాయలసీమలో ఆంధ్ర మహాసభ జరుపబడుటంటుట విపాదకరము. రాకపోకలు బొత్తిగ లేనందున భేదభావములు నిశ్శబ్దముగ దెలరేగినవి. వాటినన్నిటిని దూరుపరచలయునన్న ఇట్టి సన్నివేశములు అవసరమిప్పుడు జరుపుకుండుట అత్యావశ్యకము.

ముళాముల్లి మాట్లాడినేగాని, సామరస్యము కుదరదు. కేవలము భేదభావములు, పెంచికొనుట తప్పుకోవు. మా రాయలసీమ మహాసంఘ సభ్యులు కూడను యిట్టి అవకాశమును, త్రోసి పుచ్చరని, నా అభిప్రాయము. అఖిలాంధ్ర విస్తృత అత్యవసరము. ఇందులో అఖిలకర్ణాటకులు, ఆదర్శవాదులు, ప్రసంసనీయులును అగుదురు. వారిని జూచియైన మనము సేర్చుకొనక తప్పదు. అట్టివో, మనలోమనము, ఐకమత్యము లేక ద్వేషభావము పూనియుండుట ఆత్మద్రోహమగును.

ఇంతవరకును, బళ్లారిలో ఆంధ్ర మహాసభను, ఒకసారియైన జరపకుండుట శోచనీయము. ఆంధ్రమునకు రాయలసీమ అదిసెలవు. ఆరుపుపట్టణము బళ్లారి ప్రాంతము. ఉట్టిచో ఇష్టదైవమను, తప్పక బళ్లారిలో, మహాసభను జరిపించుట, అత్యవసర నిమిత్తముగను, న్యాయసమ్మతముగను, నున్నది.

ప్రస్తుత పరిస్థితులు, మా రాయలసీమలో, ప్రతికూలముగనే యున్నవి. కౌనుము సంపూర్ణముగ నాక్రమించినది. అయినను, కార్యసిద్ధికై, బళ్లారిలోనే జరుపవలయునను దృఢనిశ్చయముతో పాటుపడుచున్నాము. సమస్త ఆంధ్రులును, మా ప్రయత్నమునకు, దోహదమిచ్చెదరని నమ్ముచున్నాము. యిట్టిపరిస్థితులలో, యీలాటి, సన్నివేశములు గల్గిన, రాయలసీమ వాతావరణము అఖిలాంధ్రులకును స్పష్టము గాగలదు.

ఆంధ్రదేశానికి మధ్యప్రదేశము

నిజాం రాష్ట్రపు తెలంగాణాలోని 30 లక్షల ఆంధ్రులు. వీరుగాక, మైసూరు సంస్థానములోనుండు ఆంధ్రులు, అరవదేశములో నివసించు ఆంధ్రులు, తమ తమ ఆంధ్రత్వమునే మఱచిపోవలసినస్థితిలో యున్నారు. వీరందరికిని, అనుకూలముగనున్నదీ బళ్లారిపట్టణము. ఒకచో ఉత్తరాంధ్రులకు, ఒకప్రక్క తెలంగాణా ఆంధ్రులకు, వెంకొకచో మైసూరు ఆంధ్రులకు, మా రాయలసీమ ఆంధ్రులకు అందరికిని, నట్టనడుమయుండి, రాజధాను సులభముగనున్నదీప్రాంతము. గాన వీ రందఱు తప్పక యీసారి ఈ బళ్లారిలో జరుపబడు ఆంధ్రమహాసభకు విచ్చేసి, తమతమ సమస్యలు పూరించుకొని, పూర్వపు ఆంధ్రజ్యోతి, మరల ప్రకాశింపజేయవలయునని ప్రార్థన.

ఆంధ్ర మహాసభ ఇప్పట్లో జరగదా?

అధ్యక్షుడు స్పష్టమగు ప్రకటన గావింపవలెను

తెనాలి, మే 11:—

శ్రీ మల్లెల శ్రీరామమూర్తిగారిట్లు వ్రాయుచున్నారు:—

రాజమండ్రిలో ఆంధ్రమహాసభా స్థాయి సంఘసమావేశము జరిగి నెల పదిహేనుదినములైనది. ఆసమావేశమున మహాసభ జరుపుటకు జేదీ నిర్ణయము లేకపోవుటకు అధ్యక్షులవారి కథిశారమీయబడినది. అప్పుడే గడువునిర్ణయింపబడు నని అధ్యక్షులు చెప్పి అధికారమును స్వీకరించిరి. ఇంతకాలమైనను అధ్యక్షులీ విషయమై ప్రకటింపక మౌనమువహించుటకు గల కారణము తెలియదు. ఇదివరకే నూతన కార్యవర్గ యెన్నికలు జరుగవలసియున్నవనూ, మహాసభకై యెన్నికలు ముడిపెట్టబడినవి గాన అధ్యక్షులు విజయనగారు మహాసభ జరుపు ఏర్పాటుచేయు ప్రయత్నములో నున్నారా-ఇప్పట్లో మహాసభ జరుగు నవకాశములు లేవా-స్పష్టముగ ప్రకటించి మహాసభ భవిష్యత్కార్యక్రమము నిర్ణయించగోరుచున్నాను.

దుగ్గిరాలలో యువజన వైజ్ఞానిక సభలు

తెనాలి, మే 10:—

తెనాలితాలూకా దుగ్గిరాల గ్రామంలో హైస్కూలు ఆవరణయందు యువజన సంఘంవారి యాజమాన్యమున ఆటల పోటీలు వైజ్ఞానికసభలు జరిగినవి. వివిధప్రాంతములనుండి యువకు లచ్చి ఆటపాటల్లో పాల్గొనిరి. పునరూరా 100 మంది స్వచ్ఛంద సైనికులు పురవీధులలో వుత్సవము గావించిరి. అనంతరం జిల్లా యువజనసంఘాధ్యక్షులు శ్రీ మాదల వీరభద్రరావుగారు స్వాతంత్ర్య, శాంతి, అభ్యుదయజండా ప్రతిష్ఠాపన గావించిరి. మధ్యాహ్నం వాగ్వివాద పోటీలలో 12 మంది పాల్గొనిరి. ప్రేక్షకులు 150 మంది వచ్చిరి.

పోటీల అనంతరం శ్రీ వీరభద్రరావుగారు యువజనసంఘ కార్యక్రమమును గురించి వుపన్యసించిరి. రాత్రికి గ్రామాలయంవద్ద సభలో జాతీయగీతములు, కొల్లలు బుర్రకథలు చెప్పబడెను. చెడుగుడు, బాస్కెంటన్ పరుగులు మొదలైన ఆటల పోటీలలో 85 మంది పాల్గొనిరి.

శ్రీ యం. రాధాకృష్ణ ఎం. ఎ గారి అధ్యక్షతను జరిగినసభలో గెల్చినవారికి బహుమతులు పంచిపెట్టబడెను. హైస్కూలు హాలులో రష్యా రెడ్ ఆర్మీ జీవితం అనేకవైనాలతో ఆధునికయుద్ధయంత్రాలు గాంధి, జవహరు, టాగూరు మొదలగు దేశనాయకుల ఫోటోలు ప్రదర్శించారు సభ జయప్రదంగా జరిగింది. (స్వ. వి.)

హిందూపురంలో ఆహారపదార్థముల కొఱత

హిందూపురము, మే 10:—

హిందూపురమున ఆహారపదార్థముల ధరలు విపరీతముగా పెరిగిపోయి, చాలవరకు దొరకడమే దుర్లభమయినది. బీద ప్రజల నిత్యాహారములగు రాగులు, జొన్నలు మొదలైనవి దొరకనందున వారు టియ్యాన్ని వాడుతున్నారు. రాగులు హైదరాబాదు నుండి కొన్నవందల బస్తాలు ఈ పురమునకు రాబోతున్నదని తెలుస్తున్నది.

ఇప్పటికి సుమారు ఒక ఏడాది గా వర్షమురాదనది లేక ఈ తాలూకాలో చాలవరకు పంట లెండిపోయినవి. అందువల్ల చాలామంది రైతులకు మరియు పెక్కు బీద కుటుంబాలకు కూలిపని దొరకకను, ఒకవేళ దొరకినను గింజలు దొరకనిపరిస్థితి ఏర్పడినది. వర్షములు కొందరు బీదలకు రాగులు రూ1కి 4 సేర్లు విక్రయిస్తున్నారు. కిరసనాయిలు, చక్కెర దొరకడము కొంత కష్టమవుతున్నది. చక్కెర స్టోరులో పీసె 1 కి రూ 0-10-0 ప్రకారము మెంబర్లకే యిస్తున్నారు. (స్వ. వి.)

గుంటూరు జిల్లాబోర్డు ఎలిమెంటరీ స్కూళ్ల ఉపాధ్యాయ సంఘం

తెనాలి, మే 10:—

పై సంఘ నూతన కార్యవర్గపు ఎన్నికలు నిన్నటిరోజున తెనాలి మునిసిపల్ స్కూలులో శ్రీ వేమూరి సీతారామయ్యగారి అధ్యక్షతను జరిగి ఈ క్రిందివారు నూతన కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడిరి:—

అధ్యక్షులు శ్రీ భాగవతుల నారాయణమూర్తి, ఉపాధ్యక్షులు శ్రీ వేమూరి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీ ముళ్లపూడి రాఘవయ్యనాయుడు, సహాయకార్యదర్శి శ్రీ లక్కరాజు సీతారామారావు, కోశాధికారి శ్రీ సయ్యద్ హుస్సేన్, సభ్యులు వై. సి. అక్కమ్మ, జి. వి. చలపతిరావు, జె. సత్యనారాయణ, టి. వెంకయ్యనాయుడు, యస్. కోటయ్యచౌదరిగార్లు. (స్వ. వి.)

బౌద్ధయుగము నాటి స్తూపాలు

బాపట్ల శ్రీ మారేమండ రామారావుగారి ప్రసంగం

బాపట్ల, మే 11:—

నిన్న సాయంత్రము శ్రీయుత వెలగపూడి సుబ్బారావుపంతులుగారి యాజమాన్యమున బోర్డు హైస్కూలు హాలులో శ్రీయుత మారేమండ రామారావుగారు (యం. ఏ. పి. హెచ్. డి.) ఆంధ్రులకు సంబంధించిన చరిత్రపరిశోధనలో తాము "అమరావతి"లో సేకరించిన బౌద్ధయుగము నాటి స్తూపములకు సంబంధించిన ఫోటోలను మాజిక్ లాంతరు సహాయముతో ప్రేక్షకులకు చూపించి సందర్భానుసారముగ స్తూపాలయొక్క కళాసౌష్ఠవము సంబంధించి చెప్పిరి.

అమరావతిలోను, నాగార్జునకొండ, గోరి, మొదలగు ప్రదేశములలోని చారిత్రక విశేషములు, కళా విశేషములు, వివరించి చెప్పిరి. బాపట్లకు 7 మైళ్ల దూరములో బుద్ధాయి అనియూరు బుద్ధామనియు అంగుకూడ బౌద్ధకాలమునాటి చిహ్నములు శిథిలమైన రాతిపలకలయందు సుశిక్షితమైన కళా సంపదయున్న విషయము వివరించి చెప్పిరి. పురాతన పట్టణముల చరిత్రయున్నూ, రానున్న ఆంధ్రరాష్ట్రము ఎంత విశాల ఆంధ్రరాష్ట్రము రావలసి యున్నదియు పటముద్వారా చూపించి చెప్పిరి.

అధ్యక్షుని వివరిమాటలతో సభ ముగింపబడెను. (స్వ. వి.)

శ్రీ శ్రీ భైరవరసు సుబ్బారావుగారు

నెల్లూరు, మే 11:—

శ్రీ భైరవరసు సుబ్బారావుగారు బి. ఏ. ఎల్. టి. నెల్లూరు పంకటగిరి హైస్కూలు హెడ్ మాస్టరుగారు నేటి సాయంకాలము కీర్తిశేషులైరి. చనిపోవునప్పటికి వీరికి 57 సంవత్సరములు. వీరు నెల్లూరు కోఆపరేటివు సూపరిటెండెంటుగను యితర అనేక సంస్థలలో కార్యనిర్వాహకులుగను వుండిరి. వీరి సోదరులు బి. హనుమంతరావుగారు బొంబాయిలో సైన్సు ఆఫ్ ఇండియా చీఫ్ రిపోర్టరుపదవిలో నున్నారు. (స్వ. వి.)

ఆంధ్రదేశ వార్తలు

విజయనగరం

మే 9:— మొన్నటిజనవరిన, గ్రంథి సత్యనారాయణ అను విద్యార్థి పుత్రకుడు 18 కుందములు 2 శేర్లుగల బస్తాలు 21/-లు కొనిరు 25/- లకు అమ్మెనను కారణముచే, విజయనగరం మేజిస్ట్రేటుగారు, పైవర్తకునిపై నెన్సు తీసివేయుటకు సిఫారసుచేసిరి. (స్వ. వి.)

హిందూపూరు

మే 10:—సుమారు 6 నెలల క్రితము తీసివేయబడిన మున్సిపాలిటి రేకిమో కొత్తగ కమిషనరుగ వచ్చిన జనాబు హైదరాబాదు ఖానుగారి కృషిఫలితముగ మొన్నటిరోజున పునః స్థాపింపబడినది. వీరు ఒకపార్కును నిర్మించుటకై ప్రయత్నించుచున్నారు. (స్వ. వి.)

రావిపాడు

మార్కాపురం, మే 11:—

కంభంతాలూకా రావిపాడు వాస్తవ్యులును భూస్వాములును అయిన శ్రీ వేమూరి లక్ష్మీనరసింహయ్యగారు నిన్నటి ఉదయం వారి దత్తపుత్రుడగు చి॥ శ్రీనివాసులకు ఉపనయన మహోత్సవము జరిపిరి. ముహూర్తమునకు పెక్కుమంది పెద్దలు విచ్చేసిరి. (స్వ. వి.)

బరంపురం

మే 9:— గంజాంజిల్లాకలెక్టరు శ్రీ ఎస్. ఎస్. అరుణాచలంగారు గతదినం యీ జిల్లా విడిచి వెళ్లిపోయిరి.

కొత్తకలక్టరు యింకా ఛార్జీ తీసుకోలేదు. సబ్‌కలక్టరు ఆర్. ఎస్. శ్వాన్ గారికి ఛార్జీ ఒప్పగించి వారు వెళ్లిపోయిరి.

శ్రీ ఎస్. వి. రామదాసు (ఎమ్. ఎ. బి. ఎల్) గారు రావుసాహెబ్ కె. వి. మురహరిరావుగారి స్థానే బరంపురం డిస్ట్రిక్ట్ బోర్డు కమిటీ సంయుక్త కార్యదర్శిగ ఎన్నికోబడిరి. రావుసాహెబ్ మురహరిరావుగారు సివిల్ డిఫెన్సు ఆఫీసరుగా కటకం వెళ్లిపోయిరి. (స్వ. వి.)

పాలకొల్లు

మే 10:—స్థానిక పురపాలకోన్నత పాఠశాల రజతోత్సవ కార్యక్రమ సందర్భంలో ముదిసేపల్లి నాటక సమాజంవారు రెండు డ్రామాలును, హైస్కూలు ఉపాధ్యాయులు రెండు డ్రామాలును ప్రదర్శించారు. ఈ నాటకములకు వచ్చే ఆదాయము హైస్కూలు భవన నిర్మాణమునకు వినియోగించదరు. నిన్నటిరోజున ఊరేగింపుటుత్సవము జరిగిన తరువాత సభ జరుపబడెను. హైస్కూలు పాత విద్యార్థుల సంఘ నిర్మాణావశ్యకతను ఉద్ఘాటిస్తూ యువకులు మాట్లాడిరి. పెక్కుమంది పోటీపరీక్షలలో పాల్గొనిరి. గెలుపొందినవారికి బహుమతులు ఒసంగబడెను. (స్వ. వి.)

విదేశధరలు

లండను వెండి బంగారు

	లండను, మే 12:— కడపటి ధర	నేటిధర
వెండి హాజరు	23-1/2	23-1/2
వాయిదా	23-1/2	23-1/2
బాన్సు బార్ బంగారు పౌ.	8-8-0	8-8-0

లండన్ సత్తురేకులు

	లండను, మే 12:— వెనుకటి ధర	నేటిధర
ఇంగ్లీషు సత్తురేకులు (ఇంగాట్సు)		
,, ,, పౌ	261¼	261¼
మలాంచేసిన డోరియా రేకులు (యఫ్. ఒ. బి. బొంబాయి) పౌ	25⅝	25⅝

లండను మారకము

తంతెమీద	లండను, మే 12:— కడపటి ధర	నేటిధర
లండను-న్యూయార్కు	4.02-1/2	4.02-1/2
,,	4.03½	4.03½
,, మాడ్రిడ్	40.3	40.3
,, మాంట్రీల్	4.43/4.47	4.43/4.47
,, బరక్	17.3/17.4	17.3/17.4
,, బొంబాయి(కా)	1/5-31/32	1/5-31/32
,, బొంబాయి (వి)	1/6-1/32	1/6-1/32

లండను ధాన్యాలు

	లండన్, మే 12:— వెనుకటిధర	నేటిధర
అవిశెగింజలు టన్ను	1-కి మే - జూను	
,, ,,	21-0-0	21-0-0
అవిశెగింజలు బొంబాయి (లండన్)		
,, ,, నామకం పౌ	38-10-0	38-10-0
అవిశెగింజలు కలకత్తా టన్ను	1-కి	
,, ,,	32-10-0	32-10-0
కుసుమగింజలు ,,	34-0-0	34-0-0
ఆముదపు గింజలు		
,, బొంబాయి	40-0-0	40-0-0
,, కలకత్తా	40-0-0	40-0-0
కోరమాండలు వేరుసెనగపప్పు		
మరళో ఒలిచింది టన్ను	1-కి	
పశ్చిమ కోస్తాసరకు పౌ	41-0-0	41-0-0
తూర్పుకోస్తాసరకు పౌ	41-10-0	41-10-0

అవిశెనూనె లండన్ మార్కెటు

అవిశెనూనె (చమురుమాత్రం) లండన్ హండ్రెడ్ వెయిటు)	46/6	46/6

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, మే 13:—

(531 బారీ బారీ 1-కి ఎన్సు కోస్తాగిడ్డంగులు)		
క్రొత్తరకం మెషీన్‌పప్పు	ఆఫీసురకం	
,, ,, ,,	99-0-0	100-0-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి		
టెక్కుర్‌రకం	180-0-0	
ఎక్స్‌పెల్లర్	190-0-0	
టంకాయనూనె 88 పౌనులు గల డబ్బా 1-కి	17-12-9	
ఆముదము (విల్ డిలివరి) ఎన్సుపెల్లరు బర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వ రకం	220-0-0	225-0-0

చక్కెర

కాన్పూరు	43-7-6	43-11-9

ధాన్యపు ధరలు

	మదరాసు, మే 13:—	
కందిపప్పు (ఆగ్రా)	195	స్టాకులేదు
పంజాబు సెనగలు	205	34-0-9 34-4-9
,, సెనగపప్పు	205	35-8-9 36-0-9
హిందుస్తాన్ సెనగలు	205	32-4-9 32-8-9
,, సెనగపప్పు	205	స్టాకులేదు
పశాణి	(205 పౌ)	27-0-9 27-4-9
కందులు	(205 పౌ)	29-12-9 30-0-9
పెద్దలు	(225 పౌ)	29-12-9 30-0-9

ఉలవపాడు

మే 10:—స్థానిక "సాహితీ ప్రచారక సమితి" పక్షాన కె. టి. ఆచార్యగారి భవనమునందు నేడు శ్రీ పి. వెంకారెడ్డిగారి అధ్యక్షతను హిందీతరగతుల ప్రారంభోత్సవము జరిగెను. శ్రీ వేమిరెడ్డి వెంకారెడ్డిగారు తరగతులను ప్రారంభించుచూ "హిందీభాషా వశ్యకత"ను గురించియు, శ్రీ డా॥ ముద్దెల సుబ్రహ్మణ్యంగారు (స్థానిక హిందీ ప్రచారకులు) "హిందీ ప్రచారములో మా ఉద్దేశ్యము"ను గురించియు మాట్లాడిరి. (ఉ. వి.)

బాపట్ల

మే 11:— శ్రీయుత కోనా వెంకట్రావుపంతులుగారి అధ్యక్షతను బాపట్లబోర్డు హైస్కూలు ప్రాతవిద్యార్థుల 17 వ సమావేశము హైస్కూలు ఆవరణములో జరుపబడినది. ప్రాతవిద్యార్థులలో నూలువడుకు పోటీ జరిగెను. రాట్నము మీద నూలు వడుకుపోటీలో బహుమన్నితముగాను ఎక్కువగాను నూలువడికినవారికి బహుమతి ఇవ్వబడినది. తర్వాత, క్యారమ్సు, పేకాట, బాక్‌మిన్‌టన్, మైలు నడకలో ప్రథమముగ ఉత్తీర్ణులైనవారికి బహుమతులిత్తబడినవి. (స్వ. వి.)

మెన్సు గర్భధారణంవల్లగాని, లేక యితరకారణంవల్లగాని దీర్ఘకాలంనుండి, నిలిచిపోయిన ఋతు (పావాన్ని, 'రిమువవ గ్రిబ' (పర్మనెంటు రిజల్టు) ఒక్కరోజులో తిరిగి చేకూరుస్తుంది. రు 2/8, సంతాన నిరోధం-'పర్వతి' శాశ్వతంగా వుండటానికి రు. 3/-, తాత్కాలికం రు. 1/8/-, వి. పి. 0-12-0.
Kaviraj. R. CHAKRAVORTY, Ayurvedsastri (A. M.) Bhowanipur. Calcutta.
ప్రాప్తిస్థలము:—అప్పారావు, కోనాబజారు, మద్రాసు.

కావలెను

సిగరెట్ల యేజన్సీ

గొప్పరకము సిగరెట్లు, గొట్టం పొగాకుకు ప్రతి పట్టణములోను యేజంట్లు కావలెను. ఏజన్సీషరతులు ఉచితంగా పంపబడును. సిగరెట్ల శాంపిల్సుకు పోస్టేజికి వ్యాకింగుకు. 9 అణాలు పంపుడు. వీ. పి. పి. గా పంపబడవు. B (2-82)

FEDERAL (INDIA) CIGARETTS MANUFACTURING CO.
P. B. 330, LAHORE.



అద్భుతం

సిమెంటు యొక్క సర్వోపయోగ్యత

మూడేళ్లక్రిందటమాట సిమెంటుద్వారా భారతీయులకు శుభ్రమై ఆరోగ్యకరమైన గృహములూ, అందమైన వుద్యానవనములూ, కేళీసరస్సులూ, నున్నపై దుమ్ములేని రోడ్లూ, పేవ్‌మెంట్లూ ఏర్పాటవుతూవచ్చినవి. గ్రామాలలో సహితం సిమెంటు ప్రయోజనం క్రమంగా తెలిసి వచ్చింది.

ఇంతలో యుద్ధం వచ్చి సిమెంటు వక్కపెట్టున యుద్ధసన్నాహంలో పడిపోయింది. ఇప్పుడు కేళీసరస్సులకు బదులు బీల్‌బాక్సులూ, ఆయుధనిర్మాణ ఫాక్టరీలూ, విమానాశ్రయాలకు చెందిన రోడ్లూ, యుద్ధకాంక్షనపరమైన రోడ్లూ, యుద్ధబిరాలూ, ఏ. ఆర్. పి. షెల్టర్లూ, దేశరక్షణ కవసరమైన అనేక ఇతరపనులూ సాధించటం సిమెంటుపని అయింది

యుద్ధంలో విజయం లభించిన వెనక సిమెంటు మళ్లీ నిర్మాణకార్యక్రమం సాగిస్తుంది మన మందరమూ ఎంత త్వరగా సహాయం చేస్తే అంత మంచిది.

సిమెంటు మార్కెటింగ్ కంపెనీ ఆఫ్ ఇండియావారి ప్రకటన

సంతానము తప్పక కలుగును

మందుఖరీదు రూ. 3 లు మాత్రమే

వివాహం ఐన తర్వాత చాలాకాలంవరకు బిడ్డలు కలుగని స్త్రీలు మా మందును వరసగా ఏడు రాత్రులు పుచ్చుకొన్న సంతానవతులగుదురు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాల్" వాడవలెను. 8-వ రాత్రినుండి నియమము అక్కరలేదు. ఆమె గర్భవతి యగును. యీ మందు వేలమంది స్త్రీలకు సంతాన భిక్ష పెట్టింది.

ఒక "ప్రెగ్నాల్" సీసాలో యేడుమోతాదు లుండును.

వెల రూ. 2/8/- పోస్టేజి రు. 0—9—0 వేరు.

ఆర్డర్లకు యీ క్రింద అడ్రసుకు వ్రాయండి.—

లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,

సి. డి. టి. పో. బా. 34, ఢిల్లీ.

LADY DOCTOR, ZENANA DAWA KHANA,
C. D. T. Post Box 34, DELHI.

విశాలాంధ్రానికి బళ్లారి మధ్య ప్రదేశము

బళ్లారిలోనే మహాసభ జరుపుట ఉచితం

రాయలసీమ నాయకుని ప్రకటన

బళ్లారి, మే 12:—

ఆంధ్రమహాసభ స్థాయిసంఘ సభ్యులు వై. యస్. హనుమంతరావుగారిట్లు వ్రాయుచున్నారు:—

మిత్రుడగు శ్రీ మల్లెల శ్రీరామమూర్తిగారు యీసారి ఆంధ్రమహాసభను బళ్లారిలోనే జరుపవలయునని తగిన కారణములచే నిరూపించుచు గావించిన ప్రకటనను అభినందించుచు బలపరచుచున్నాను. ఇంతవరకును రాయలసీమలో ఆంధ్ర మహాసభ జరుపబడుటంటుట విపాదకరము. రాకపోకలు బొత్తిగ లేనందున భేదభావములు నిశ్శబ్దముగ దెలరేగినవి. వాటినన్నిటిని దూరుపరచలయునన్న ఇట్టి సన్నివేశములు అవసరమిప్పుడు జరుపుకుండుట అత్యావశ్యకము.

ముళాముల్లి మాట్లాడినేగాని, సామరస్యము కుదరదు. కేవలము భేదభావములు, పెంచికొనుట తప్పుకోవు. మా రాయలసీమ మహాసంఘ సభ్యులు కూడను యిట్టి అవకాశమును, త్రోసి పుచ్చరని, నా అభిప్రాయము. అఖిలాంధ్ర విస్తృత అత్యవసరము. ఇందులో అఖిలకర్ణాటకులు, ఆదర్శవాదులు, ప్రసంసనీయులును అగుదురు. వారిని జూచియైన మనము సేర్చుకొనక తప్పదు. అట్టివో, మనలోమనము, ఐకమత్యము లేక ద్వేషభావము పూనియుండుట ఆత్మద్రోహమగును.

ఇంతవరకును, బళ్లారిలో ఆంధ్ర మహాసభను, ఒకసారియైన జరపకుండుట శోచనీయము. ఆంధ్రమునకు రాయలసీమ అదిసెలవు. అరుపుపట్టణము బళ్లారి ప్రాంతము. ఉట్టిచో ఇష్టదైవమను, తప్పక బళ్లారిలో, మహాసభను జరిపించుట, అత్యవసర నిమిత్తముగను, న్యాయసమ్మతముగను, నున్నది.

ప్రస్తుత పరిస్థితులు, మా రాయలసీమలో, ప్రతికూలముగనే యున్నవి. కౌనుము సంపూర్ణముగ నాక్రమించినది. అయినను, కార్యసిద్ధికై, బళ్లారిలోనే జరుపవలయునను దృఢనిశ్చయముతో పాటుపడుచున్నాము. సమస్త ఆంధ్రులును, మా ప్రయత్నమునకు, దోహదమిచ్చెదరని నమ్ముచున్నాము. యిట్టిపరిస్థితులలో, యీలాటి, సన్నివేశములు గల్గిన, రాయలసీమ వాతావరణము అఖిలాంధ్రులకును స్పష్టము గాగలదు.

ఆంధ్రదేశానికి మధ్యప్రదేశము

నిజాం రాష్ట్రపు తెలంగాణాలోని 30 లక్షల ఆంధ్రులు. వీరుగాక, మైసూరు సంస్థానములోనుండు ఆంధ్రులు, అరవదేశములో నివసించు ఆంధ్రులు, తమ తమ ఆంధ్రత్వమునే మఱచిపోవలసినస్థితిలో యున్నారు. వీరందరికిని, అనుకూలముగనున్నదీ బళ్లారిపట్టణము. ఒకచో ఉత్తరాంధ్రులకు, ఒకప్రక్క తెలంగాణా ఆంధ్రులకు, వెంకొకచో మైసూరు ఆంధ్రులకు, మా రాయలసీమ ఆంధ్రులకు అందరికిని, నట్టనడుమయుండి, రాజధాను సులభముగనున్నదీప్రాంతము. గాన వీ రందఱు తప్పక యీసారి ఈ బళ్లారిలో జరుపబడు ఆంధ్రమహాసభకు విచ్చేసి, తమతమ సమస్యలు పూరించుకొని, పూర్వపు ఆంధ్రజ్యోతి, మరల ప్రకాశింపజేయవలయునని ప్రార్థన.

ఆంధ్రదేశ ప్రింటర్సు, పబ్లిషర్సు మహాసభ

తెజవాడ, మే 11:—

ఆంధ్రదేశ ప్రింటర్సు పబ్లిషర్సు మహాసభ మునిసిపల్ హైస్కూలు భవనములో శ్రీయుత ఈదర వెంకటరావు పంతులుగారి అధ్యక్షతను జరిగినది.

సమావేశకర్త శ్రీ యం. శేషాచలంగారు సభాసమావేశము నుగురించి సభికులకు ఎరుకపరచి ప్రస్తుత పేపరు సరఫరాలనుగురించి విపులముగా ముచ్చటించిరి.

శ్రీ అయ్యంకి వెంకటరమణయ్యపంతులుగారు వీరల గౌరవార్థము ఒక అల్పాహారమిందు గావించిరి.

తదుపరి కొన్ని తీర్మానములు ప్రభుత్వంవారిని కోరుచు తీర్మానించిరి. (ఉ. వి.)

ఆంధ్రరాష్ట్ర రైతుల ఘనఏజంటు బరెస్టు

నిడుదవోలు, మే 11:

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ ఏజంటగు శ్రీ యాచిన సుబ్బారావుగారిని వారి స్వగ్రామమగు చింతలపల్లెలో నిన్న సాయంత్రము తెనాలి పోలీసు సూపరింటెండెంటు రు డిఫెన్సు ఆఫ్ ఇండియా రూల్సు 129 శెక్షనుక్రింద అరెస్టుచేసిరి. అనంతరం తెనాలి తీసుకవెళ్లిరి. శ్రీ కోసరాజు అమ్మయ్యగారిని (గుంటూరుజిల్లా జాతీయ యువజన సంఘ ప్రెసిడెంటు) జామీను మీద విడుదల చేసిరి. (స్వ. వి.)

స్పెషలు క్రిమినలు కోర్టుల ఆర్డినెన్సు

ఫెడరలుకోర్టులో అప్పీలు విచారణ 27 తేది

ఢిల్లీ, మే 12:—

స్పెషల్ క్రిమినల్ కోర్టుల ఆర్డినెన్సులో కొన్ని నిబంధనలు చెల్లవు అని కలకత్తా హైకోర్టు వారు యిచ్చిన తీర్పు విషయంలో దానిమీద బెంగాల్ ప్రభుత్వం వారు ఫెడరల్ కోర్టులో అపీలు చేశారు. ఈ అపీలు విచారణను యీ నెల 27 తేదీన జరుపడానికి ఫెడరల్ కోర్టువారు నిశ్చయించారు.

అప్పీలులో ముద్దాయిల విడుదల

కాశీ, మే 12:—

1942 ఆగస్టులలో అల్లరులలో పాల్గొన్నందుకు కాశీలో స్పెషలు మేజస్ట్రేటు డి. ర. చట్టం 35 నిబంధనకింద 17 మందికి ఇరవై ఏడు రోజుల కఠిన శిక్షను ఇరవై 15 లక్షల రూపాయల జుర్మానా విధించారు. దీనిమీద వీరు కాశీలో స్పెషల్ జడ్జీ కోర్టులో అపీలుచేశారు. స్పెషలు మేజస్ట్రేటులను జ్యూరీయు దొరతనంవారే నియమించవలెను. ఈ కేసును విచారణచేసిన స్పెషలు మేజస్ట్రేటును సంయుక్త రాష్ట్రాల దొరతనంవారి కార్యదర్శి నియమించారు గాని దొరతనంవారు నియమించలేదు గనుక ఈ కేసును విచారణచేయడానికి యీ మేజస్ట్రేటుకు అధికారంలేదు గనుక వీరి తంపునిని వెంటనే వదులుకోవలెను. అని యీ వారు స్పెషలు జడ్జీ తీర్పునకు చేశారు.

కేసుల పునర్విచారణ

పాట్నా, మే 12:—

1942 రెండవ ఆర్డినెన్సు అనబడే స్పెషల్ క్రిమినల్ కోర్టుల ఆర్డినెన్సు 8 వ సెక్షన్ క్రింద బీహారులో శిక్షించబడినవారి కేసులను గురించి పునర్విచారణ చేసేందుకు బీహారు దొరతనంవారు పాట్నా హైకోర్టు జడ్జీలలో ఒక రైనా న్యాయమూర్తి పి. కె. ఎల్. బ్రోగా - ప్రత్యేక న్యాయాధికారిగా యీ నెల 7 వ తేదీని నియమించారు అని యీనాళ పెలువడిన గెజెటు ఎక్స్ట్రార్డినరీలో వుంది.

ఉత్కళంలో శిక్షించబడినవారి సంఖ్య

కటకు, మే 13:—

ఉత్కళంలో యీలోజుపరికి 2వ నిబంధనకింద 893 మందిని కారాగారాలలో నిర్బంధించారు. వీరిలో కోర్టులలో కేసులను రుజువుచేయ్యలేక తిక్కినవారిమీద కోర్టులలో కేసులను దాఖలు చేశారు. వారి లో 1887 మందికి కోర్టులవారు శిక్ష వేశారు. వీరు కారాగారాలలో శిక్షననుభవిస్తున్నారు. అని యీనాళ కటకలో జరిగిన విలేకరులసభలో ప్రభుత్వప్రతినిధి చెప్పాడు.

కలకత్తా హైకోర్టులో అపీళ్లు

కలకత్తా, మే 12:—

1942 రెండవ ఆర్డినెన్సుకింద నియమించబడ్డ స్పెషలు మేజస్ట్రేటులవల్ల శిక్ష వేయబడిన 16 మంది ఖైదీలపక్షమున యీవారు కలకత్తా హైకోర్టులో న్యాయమూర్తుల డివిజన్ బెంచ్ కోర్టులో ఖైదీల న్యాయవాదులు డి. ప్రా. కోడు 491 వ సెక్షను ప్రకారం అప్పీలు దాఖలుచేశారు. ఈ 16 అపీళ్లలోను కూడ న్యాయమూర్తులు దొరతనంవారికి నోటీసులను పంపారు.

కోర్టులో వాదించుటకు ఫజలుఉల్ హక్కు అనుమతి

కలకత్తా, మే 12:—

నరేంద్రనాథ్ సేనుప్తగారిని వధించిన 28 వ నిబంధనకింద అరెస్టు చేశారు. సుప్తగారు కలకత్తా హైకోర్టులో అపీలుచేశారు. బెంగాలు మాజీ ప్రధాన మంత్రి ఫజలుల్ హక్కుగారు మొదటిసారి కలకత్తా హైకోర్టు అడ్వకేటుగానే వున్నారు గనుక హక్కుగారు యీ వారం హైకోర్టులో సేనుప్తగారి పక్షాన వాదించారు. సేనుప్తగారిని అరెస్టు చేసినప్పుడు వారు ప్రధాన మంత్రిగా వున్నారు. అప్పుడు హక్కుగారు సేనుప్తగారి విషయంలో కొన్ని వుత్తరువులు చేశారు గనుక సేనుప్తగారి పక్షాన హక్కుగారు వాదించకూడదు అని కోర్టులో ప్రభుత్వ న్యాయవాది చెప్పాడు.

అపీలు దాఖలునరుంచి హక్కు యే యే సంగతులు తెలిసివున్నా యీ కేసులో వాదించడంలో వారిని హైకోర్టులో తలపెట్టకూడదు అని అపీలుకు సంబంధించిన అంశాలను గురించి మాత్రమే మాట్లాడుతాను, అందువల్ల అపీలుదారుకు నష్టం కలిగితే కలగవచ్చునుగాని దొరతనంవారికి నష్టం కలిగేలాగు నేనేమీ చెప్పను, అని హక్కుగారు న్యాయమూర్తులకు తెలియజేశారు. ప్రభుత్వ న్యాయవాది అపీలుదారుకు న్యాయమూర్తులు తిరస్కరించారు. ఈ కేసులో వాదించడానికి హక్కుగారికి అధికారంవుందని తీర్పు ఇచ్చారు. ఆ తరువాత యీ అపీలులో వాదప్రతివాదాలు జరిగాయి.

స్వాతంత్ర్యసంపాదనకు ఐకమత్యం అవసరం

నాయకుల విడుదలకు మస్లింలీగు పూనుకొనవలెను

నజీరు హుసానుసతిగారి విజ్ఞప్తి

లక్నో, మే 12:—

సంయుక్త రాష్ట్రాల లెజిస్లేటివ్ కౌన్సిలులో సభ్యులుగా వున్న నజీరుహుసాను సతిగారు లక్నోలో విలేఖరులసభలో మాట్లాడుచు ఇట్లు చెప్పిరి.—

గాంధీగారు తనకు వుత్తరం వ్రాసినట్టయితే కాంగ్రెసువారులతో కూడ కూటమిగా కాంగ్రెసుకూ ముస్లింలీగుకూ సమాధానము కుదుర్చుటకు పనిచేస్తానని జిన్నాగారు చెప్పియున్నారు. గాంధీగారిప్పుడు పెరసాలలో వున్నారు గనక గాంధీగారు తనకు ఉత్తరం వ్రాయడానికి అధికారులే అవకాశములను కలిగించవలెనని జిన్నావారి వుద్దేశం. కాని ఈలాగు అవకాశమును కలిగించవలెననిగాని కాంగ్రెసు నాయకులు సందర్శిని వెంటనే వదలవలెననిగాని దొరతనంవారిని కోరుచున్నదేశమును జిన్నాగారు కనుపరచలేదు. దేశంలో సమస్తప్రజలున్ను పూర్తిగా యేకీభవిస్తేగాని దేశానికి స్వాతంత్ర్యం రాదన్న విషయమును యిప్పుడు దేశంలో అన్నిపక్షాల వారున్ను పూర్తిగా తెలుసుకొగలిగినందుకు తానుచాలా సంతోషిస్తున్నానని యీమాట చెప్పారు. కాంగ్రెసుమస్లింలీగు పార్టీలకు మొదట సమాధానం కుదిరితే తరువాత అన్ని పార్టీలవారికిన్ని కూడా సమాధానం కుదరడానికి యొక్క అవకాశంవుంటుంది

హిందూమహాసభవారి పట్టుదల

సమస్తప్రజలున్ను యేకీభవిస్తేగాని దేశానికి స్వాతంత్ర్యం రాదన్న విషయమును భారత హిందూమహాసభ నాయకులలో కొందరు బాగానే తెలుసుకొన్నారుగాని ముస్లింలీగువారి కోరికలకు యెంతమాత్రం అంగీకరించనమని మహాసభవారి ప్రెస్డెంటుకూడా గట్టి పట్టుదలతో చెబుతూనే వున్నారు.

ఇండియాలో చీలికలు కలగగూడదు

ఇండియాదేశంలో చీలికలు కలిగితే ఫెడరేషనులో చేరకుండా వుండే రాష్ట్రాలకు కూడా దౌర్భాగ్యంవిధిగా కలగుతుంది. గనుక ఇండియాలో చీలికలను కలిగించడం తన కెంతమాత్రం యిష్టం లేదని యీ మె చెప్పారు.

స్వయంప్రతిపత్తి రాజ్యాధికారం

ప్రజాపరిపాలన విధానంలో స్వయంప్రతిపత్తి రాజ్యాధికారం ముఖ్యతత్వమైన హక్కు. ఈ హక్కును అంగీకరిస్తే పాకిస్థానుకు కూడా అంగీకరించవలసివస్తుంది. ఈ హక్కును అంగీకరించకపోతే దేశంలో పార్టీజనకమైన అయికమత్యం కలగకనే కలగదు ఈ ఐకమత్యం కలగకపోతే దేశానికి సంపూర్ణస్వాతంత్ర్యం రావన్న విషయం కూడా అభిప్రాయపడుతున్నాను.

అవమానభావమును వెంటనే తొలగించాలి

దేశంలో అన్ని పార్టీలవారున్ను కలసి రాజకీయ అవమానభావమును వెంటనే తొలగించాలి. అన్ని పార్టీలవారున్ను కలసి దేశంలో వెంటనే జాతీయ ప్రభుత్వమును ఏర్పరచవలెను. అవమానభావంతొలిగితేగాని జాతీయ ప్రభుత్వమును ఏర్పరచడానికి వీలుండదు. ఇపుడు దేశంలో ఆర్థిక దుస్థితి చాలా అధికమవుతూ వుంది. ప్రజలలో మిక్కిలి హెచ్చుమందికి ముఖ్యంగా కావలసిన ఆహారపదార్థాలు కూడా లభించడంలేదు. అందువల్ల దేశంలో మిక్కిలి హెచ్చుమంది ప్రజలకు దుర్భరమైన దుస్థితి యేర్పడ్డది. ఈ దుర్భర స్థితి రోజురోజుకు హెచ్చుతూ వుంటేగాని తగ్గడంలేదు. దీనివల్ల జాతీయ ఉద్యమానికి కూడా ప్రబలమైన నష్టం తప్పకుండా కలుగుతుంది. గనుక దేశంలో వెంటనే జాతీయప్రభుత్వమును యేర్పరిచేందుకు అన్ని పార్టీలవారున్ను కూడా యిప్పుడు సర్వశక్తులను వినియోగించవలెను.

నాయకుల విడుదల

కాంగ్రెసు నాయకుల నందరిని దొరతనంవారు వెంటనే వదలివేయవలెనని కోరుతూ దేశంలో ప్రజలందరూకూడా తక్షణమే గొప్ప ఆందోళనమును జరుపవలెను. ఈఆందోళనలో ముస్లింలీగువారున కూడ పూనుకొని ఇతరపక్షాలతో కలసి పనిచేయవలెను. అని యీమె చెప్పారు.

పొగన్నూరులో కలరా

నిడుబ్రోలు, మే 11:—

పొగన్నూరులో కలరావ్యాధి ముమ్మరకు తగిలి 1 ఘనిషి చనిపోయినట్లు హెల్త్ డిపార్టుమెంటువారు చెప్పిరి.

ఈనెల 18, 19, 20, తేదీలలో జరుగు శ్రీ భావనారాయణ స్వామివారి కల్యాణ పుష్కరములకుపచ్చు యాత్రికులంతా కలరా ఇంజెక్షనులు చేయించుకొని రావలయునని హెల్త్ డిపార్టుమెంటువారు యాత్రికులను హెచ్చరించుచున్నారు. (స్వ. వి.)

స్థానిక వార్తలు

క్రిమినల్ ప్రైబ్యునల్ యాక్టు సవరణ

మద్రాసు, మే 13:—

1924 క్రిమినల్ ప్రైబ్యునల్ యాక్టును సవరిస్తూ ఒకబిల్లు గెజెటులో ప్రచురించబడినది ఇది రెండు భాగాలుగా వుంది. సదరు చట్టం అమలుపరచటంలో గడించిన అనుభవాన్ని బట్టి సవరణచేయబడ్డది. సాధ్యమైనంతవరకు నిబంధనలు సడలించడానికి ప్రయత్నించబడింది.

పతన నేరస్థులు క్రిమినల్ ప్రైబ్యునల్ యాక్టు

పతన నేరస్థులకు క్రిమినల్ ట్రయిబ్యునల్ చట్టాన్ని (1924) వర్తింపచేయ్యటానికి ఒక బిల్లు ఈవారం గెజెటులో ప్రకటించబడింది. క్రిమినల్ ట్రయిబ్యునల్ యాక్టు సవరించి వర్తించేబడులు ఈ సందర్భంలో ప్రత్యేకచట్టం చెయ్యటం, అవసరమైన సందర్భాల్లో నేరస్థుల సంచారం విషయమై నిర్బంధం ఏర్పరచటం అవసరమని గుర్తింపబడింది. ఇందుకు ఆక్షేపణలున్నవారు గాని, సూచనలు చేసేవారుగాని ఆగస్టు 26 వ తేదీలోపున హోండిపార్టుమెంటుకు పంపుకోవాలి.

ఉద్యోగవార్తలు

శ్రీ ఎన్ పార్థసారథి, (కంజీవరం) నుంచి చిత్తూరుజిల్లా ఆరోగ్య శాఖాధికారిగా నియమించబడిరి.

జి. సంకుని, గుంటూరు ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్సు మే 1 వ తేదీనుంచి రెండు నెలలు సెలవు ఇవ్వబడింది.

కర్నూలు లింగప్లిస్థానే కడప కలెక్టరు శ్రీ ఎన్. రాఘవేంద్రరావు తూ॥ గో॥ జిల్లా కలెక్టరుగ నియమించబడిరి. వారిస్థానే కడప కలెక్టరుగ డబ్ల్యు. హెచ్. మిచెల్ గారు యాప్టుచేయగు.

సి. పి. స్కాటు సర్వీసుపట్టం సబ్ కలెక్టరుగ 19 రోజులు సెలవు ఇవ్వబడింది.

శ్రీ కె. ఎం. ఉన్నితన్ ఐ. సి. యస్. సెలవునుంచి రాగానే గుంటూరు కలెక్టరుగ వ్యవహరిస్తారు.

బస్సులు - టైరు

ఒకటి రెండు టైర్లు, ట్యూబులు లేక నడపకుండావున్న బస్సులు తీసుకొని నడిపించేట్లు చెయ్యడం అవసరమని ప్రభుత్వం తలచారు. భారతప్రభుత్వచట్టం 75 ఎ రూల్ అనుసరించి పనికివచ్చే ట్యూబులను, టైర్లను సమకూలుచేసి, అట్లు వచ్చినవాటిని సరసమైన ధరలకు అమ్ముటగాని లేక బ్రాంచ్ఆఫీసులో లేకపోతే జిల్లాకేంద్రాలకు ఇచ్చుటగాని చెయ్యవలెనని మద్రాసు ప్రభుత్వప్రకటన చెప్పుతోంది.

రాష్ట్రారోగ్యం

మే 1వ తేదీ అంతానికి మద్రాసు రాష్ట్రంలో కలరా తగిలినవారు 1173 మంది. చావులు 560. మసూరి 671 చావులు 136. ప్లేగు 6 చావులు 4 కలరా గుంటూరు, టిన్నెవెల్లి, ఉ. ఆర్కాటులో హెచ్చుగ వుంటాయి. ఉభయ గోదావరి మండలాల్లో ఒకమాదిరిగా యుండెను.

పబ్లిక్ సర్వీసు కమిషను ప్రభుత్వోద్యోగాలు

యుద్ధకాలంలో పబ్లిక్ సర్వీసులకు పైచెట్టుగ నెగ్రోట్ చేయుటకు ప్రభుత్వం తాన్ని సూచనలిచ్చారు. మా మూలగ గజిటీల్లో నియామకాలు జరుగుతవి. అవసరమైన సందర్భాలలో పబ్లిక్ సర్వీసు కమిషనును గూడా సంప్రదింతురు. అటుల నియమింపబడిన వారి స్థానాలకు యుద్ధానంతరం వార్ సర్వీసులో పనిచేసిన వాళ్లు వస్తే వాళ్లకు 'ప్రిఫరెన్సు' ఇవ్వబడును.

శ్రీ॥ శ్రీ॥ మహమ్మద్ హాకిం

అడ్వొకేటు మహమ్మద్ అబ్దుల్ హాకిం గారు కొన్నిరోజులుగ జ్వరంవల్ల బాధపడుతూ రాయచోటి ఆసుపత్రిలో నిన్న సాం. 8½ గంటలకు చనిపోయారు. వీరు అడ్వొకేట్సు అసోసియేషను కార్యనిర్వాహక సభ్యులు. ద. భా. మహమ్మదీయ విద్యాసంఘ కార్యవర్గమునందు గూడా సభ్యులు.

కైరుప్పల టెస్టువర్కు

రిలీఫువర్కు గుర్తింపబడినది

పత్తికొండ, మే 11:—

కైరుప్పలగ్రామం క్యాంపులోగలకూలీలు 2500 వరకు యున్నారు. ఇంతవరకు అచ్చట జరుగుపని టెస్టువర్కు క్రింద జరుగుతూ యుండినది. అందుచేత తెరణీకల్లు బి. అగ్రహారం క్యాంపులవలె కూలీలు యెక్కువ కూడలేదు. 5, 6 రోజుల క్రిందట టెస్టువర్కునుండి రిలీఫువర్కుకు గవర్నమెంటువారు మార్చినట్లు తెలియుచున్నది. ఈ సంగతి తెలియగానే కూలీలు యెక్కువగా చేరుచున్నారు. గంజిముద్దలు (తిండి) పిల్లలు ముసలివాళ్లకు ఖంతి, సుడ్డి కురూపులకు పెట్టుటకు యేర్పాటుచేసినారు. పదివేలగజాలనుడ్డను కూడా తెప్పించి నిరుపేదలకు వారి వారి పరిస్థితులనుబట్టి దుస్తుల మూలముగ యిచ్చుట కేర్పాట్లు చేసినట్లు తెలియుచున్నది. (స్వ. వి.)

అంబేద్కరు సూచన

(1-వ పేజి తరువాయి)

షెడ్యూల్డుజిల్లాలు సంయుక్త భారతదేశములోనుండి తదనంతరము వేరై, పాకిస్థానుకు నేర్పరుచు కొనుట. లేదా, (2) వెంటనే షెడ్యూల్డుజిల్లాలు పాకిస్థానుగా నేర్పడి పదిసంవత్సరముల యనంతరము గైకొనబడు రిఫరెండమ్ ద్వారాను, పాకిస్థాను, హిందూస్థాను అంగీకరించు మతకులపైనను పాకిస్థానును సంయుక్త భారతదేశములో కలిపివేయుట.

(4) వెంటనే పాకిస్థాను యేర్పడవలెనని మహమ్మదీయులు నిర్ణయించుచో పాకిస్థానుకును హిందూస్థానుకును సంబంధించు సమస్యలను నర్చించుటకై సగముమంది హిందూస్థాను ప్రతినిధులతోను, సగముమంది పాకిస్థాను ప్రతినిధులతోను కూడిన 'కాన్సిలు ఆఫ్ ఇండియా' సంఘము నేర్పరుపవలెను. పది సంవత్సరముల యనంతరము హిందూస్థానులో కలియుటకై పాకిస్థానువారు నిర్ణయించుచో ఈ సంఘమును రద్దుచేయవలెను.

శాసనము చేసినవెంటనే రిఫరెండము గైకొనవలసిన అవసరము లేదు. ఈ పనిని యుద్ధానంతరము చేయవచ్చును. ఇట్టి శాసనము గావించుటవల్ల హిందువులకును మహమ్మదీయులకును సంతృప్తికలుగును. ఎందుకనగా, యుద్ధానంతర మేర్పడు రెట్టిలాజ్యాంగ విధానమైనను, ప్రజామోదము బడసినదిగా నుండునను నమ్మకము ఉభయులకు కలుగును. ఉభయులకు ఈనమ్మకము కలుగుచో యుద్ధసమయమున జాతీయప్రభుత్వ మేర్పడుటకు అవకాశముండును."

మహమ్మదీయులు అధికసంఖ్యాకులుగా నున్న రాష్ట్రములవారు మహమ్మదీయ మెజారిటీలతో తీర్మానములు గావించిన మీదటనే రిఫరెండముద్వారా జనాభిప్రాయము కనుగొను పని ప్రారంభమగునని డా॥ అంబేద్కరుగారు చెప్పిరి.

ఆస్ట్రేలియా యుద్ధఖైదీలు

మెల్బోర్నె, మే 12:—

ఆస్ట్రేలియా యుద్ధ శాఖామంత్రి ఫోర్డు గారు ఇట్లు చెప్పిరి.

మలయాలోను తాయిలాండులోను జపానువారు యుద్ధ ఖయిదీలుగా పట్టుకొన్న ఆస్ట్రేలియనుల తాలూకు 1300 మంది పేరులను జనీవాకెట్టు క్రాసు సంఘమువారిద్వారా తెలియజేసిరి. ఈ యుద్ధ ఖయిదీలు ఉండే ప్రదేశములను వచ్చి జనీవా రెడ్ క్రాసు సంఘ ప్రతినిధులు చూడవచ్చునని తెలియచేసిరి. కాని యీ యుద్ధ ఖయిదీలచే రోడ్డులను రైలుమార్గములను వేయించుచున్నారని తెలియుచున్నది.

ధర్మవరంలో ఆహారద్రవ్యాలకి ఇబ్బంది

ఆహారధాన్యముల వెలలు క్రమముగ మితిమీరిపోవుచున్నవి. వర్షములు రాకుండుట వలన ముందెట్లుండునో యని భయపడి రైతులున్నధాన్యమును కొంచెముకూడ అమ్మకుండుటచే కూలివారు చేతపైకముంచికొని యీవారంతయు తిరిగినను ధాన్యము లభింపకున్నది. వీదలకొట్టులో సంతనాడు మాత్రము ధాన్యము దొరకుచున్నది. (స్వ. వి.)

రైళ్లు రాకపోకలు

సెంట్రల్ యం. యస్. యం. రైల్వే

బండ్లపేరు	బయలుదేరువేళ	వచ్చువేళ
కలకత్తా మెయిలు	సా. 5 20	ఉ. 8 50
గ్రాండుట్రంకుఎక్స్ప్రెస్	ఉ. 7 40	రా 7 35
కుర్లారోడు పాసింజరు	రా. 7 40	ఉ. 12 10
వాస్తేరు పాసింజరు	ఉ. 8 50	రా. 7 15
బొంబాయి మెయిలు	సా. 6 35	ఉ. 6 40
,, ఎక్స్ప్రెస్	ఉ. 7 30	సా 7 50
జేజినుంట పాసింజరు	—	ఉ. 9 50
బెంగ్లూరు మెయిలు	రా. 8 15	ఉ. 6 20
బెంగ్లూరు ఎక్స్ప్రెస్	మ. 10 35	మ. 4 40
బెంగ్లూరు పాసింజరు	ఉ. 6 0	రా. 100
బెంగ్లూరు పాసింజరు	రా. 9 5	ఉ. 6 0
అర్కోణం పాసింజరు	సా. 5 30	—

యస్. ఐ. రైల్వే సెంట్రల్

నీలగిరి ఎక్స్ప్రెస్	రా. 8 0	ఉ. 6 55
మలకొ. ఎక్స్ప్రెస్	రా. 7 10	ఉ. 7 18

ఎగ్మూరు

ఇంజోసిలోనుఎక్స్ప్రెస్	రా. 8 15	ఉ.7 40
మెట్టూరుపాసింజరు	ఉ. 6 20	రా. 7 25
మధుర పాసెంజరు	రా. 10-45	ఉ.6-45

కార్డులైను

తిరుచినాపల్లి ఫా॥ పా॥	—	సా. 4 0
తిరువేంద్రంఎక్స్ప్రెస్	రా. 7 30	ఉ. 7 5
నగుర్కోటి ఫా॥పా॥	ఉ. 10 15	మ. —

చీచి

గుంటూరు పాసింజరు	సా. 5 55	ఉ. 9 34



వనితలు జలక్రీడలాడుటను

సూచించు మొగలాయి చిత్రము

హమామ్ సబ్బు యొక్క సూర్యవారమూత గమనింపుడు. జాని బరువు వందు మార్పు ఏమాత్రము లేదు.



టాంకో సేల్స్ డిపార్టుమెంటు
మద్రాసు - సికిందరాబాదు.

పూర్వము మొగలాయి దర్బారులలోని వనితలు మందు వేసవిలో తమ సొగసును కాపాడుకొనుటకు నిర్మితమైన ప్రత్యేక కొలనులందలి సుగంధ పరిమిళితమగు చల్లని నీటిలో జలక్రీడలాడి హాయిని పొందెడువారు.

ఈ రోజులలో అట్టి హాయినే, అట్టి మలయసుగంధ సువాసనను హమామ్ సబ్బుతో స్నాన మాచరించిన, మీరు పొందగలరు.

హమామ్

మీ స్నానమునకు యోగ్యమైన గొప్ప సబ్బు.

ది తాతా ఆయిల్ మిల్స్ కంపెనీ, లిమిటెడ్., తాతాపురం - బొంబాయి.

బంగారు వెండి ధరలు

చెన్నపురి, మే 13:— 1-0 Xo.

పవరను 1-కి	(టాంకు ధర)	65.4.0
పవరను 1-కి	(చిల్లర ధర)	65-8-0
పెట్లా బంగారు	(తులం)	98-0-0
గోల్డు మూసా తులము 1-కి		92-0-0
సీమవెండి తులము 100-కి (రిడి)		135-0-0
వెండి తులం	1-కి	1-6-0

ఉచిత్తము

బంగారం ప్రియంకావటంవల్ల లాహోరు ఫాన్సీ న్యూగోల్డు పనిచ్చువారు, తమచే తయారుచేయబడిన ఫ్యాన్సీ న్యూగోల్డు ఆభరణాలను తయారుచేసి ప్రజల కోరికలను యీడేర్చిరి. అందుకని ప్రతి సామాన్యమునకు వివాహాది శుభకార్యాలకు అసలు బంగారంతో అన్నివిధాలా కూడ తులతూగు యీ ఆభరణాలను ధరించి, ఆడంబరంగా నుండవచ్చును. వెలకు రు. 50 మొదలు రు. 200 వరకు, ప్రతిపట్టణంలోను ఏజెంట్లు కావలెను. ఒకజత గాజులు, ఒకజత కమ్మలు, రెండు ఉంగరాలు, ఒక తాయిత్తు, రు. 6 పంపితే శాంపిల్సుగా పంపబడును. నచ్చనిచో డబ్బు వాపసు చేయబడును. ఏజన్సీమరతులు, క్యాటలాగు ఉచితము. 4 (2-80)

FANCY NEW GOLD WORKS,
Post Box 282, (A. P, M) Lahore.

సంతాన నిరోధం 'దంపతి-సఖ' కార్యతనిరోధానికి రు 4/4. తాత్కాలికం రు 1/8.

ఋతు స్రావం, సుఖప్రసవం—'చెంబకి-లేదని' యంతశాలం నుండైనా, ఏ కారణంవల్ల నైనా నిలిచిపోయిన ఋతుస్రావాన్ని 24గంటలలో చేయగల్గుతుంది. రు.2/12, చికిత్సకూడా చేయబడును. వి. పి. అ. 12 అధికం.

సత్తువ 'మదన విలాస రసాయన' కోల్పోయిన బలము, జ్ఞాపకశక్తిని, తిరిగి చేకూర్చి క్రొత్త రక్తాన్ని పట్టించును. రు. 2/8, వి. పి. అ. 12 అధికం.

Kaviraj. M. KAVYATIRTHA (A.P.) Jalpaiguri.
Branch:—70, Cornwallis St., Calcutta.

రూ 60,000 ల ఆభరణాలు

యిచ్చివేయబడుచున్నవి

మా మినర్వాగోల్డు అందరికి తెలియటానికి ప్రస్తుతం, 6 తులాల మినర్వాగోల్డు, ఒకజత చెవిపోసులు ఒకజత ఫాన్సీగాజులు, 2 ఉంగరాలు గల ఒక కాంటెలు సెట్టును యీతగ్గింపు తీసివేయక మునుపే బ్రాసు కొనువారికి, యిచ్చివేయ నిశ్చయించుకొంటిమి. ఈ బంగారం గీటురాతిపై అసలు బంగారంతో వుంటుంది, అసలు బంగారముతో కలుస్తుంది. బొమ్మ నిలకొట్టలాను, పూర్తివివరాలు ఉచితం. 1 (2-79)

MINERVA GOLD CORPORATION.
(A. Pt.) PUTLIGHAR, AMRITSAR.



బవాసు తిరిగి ప్రారంభమగుచున్నది. మొట్టమొదట రక్తపుపోటు (బిపిక్టర్డు) ఒక్కరోజులో బవాసుకు దక్కవర్పును, ఎంతశాస్త్రీకరం నివ్వినా ఫలితంలేదు. సర్వసంధానికి నిర్బంధమైన మందు. రూ. 2-8-0. పూర్తివివరాలకు ఇంగ్లీషులో వ్రాయండి.

Dr. B K. BHADURY, Sirajganj.
(Bengal) B. A. R.

మెన్సో సర్వ రకాల పొంటు రిలక్షణ్డు. ఋతుస్రావము ప్రారంభమగుటకు 6 గంటలలోపల నిలిచిపోయినా, 6 గంటలలోపరిచేస్తుంది. ఇదివరు 2/8. వి.పి. 11 అ. ఇంగ్లీషులో వ్రాయుము. వివేకములకు వి.పి.పి. అంగీకరింపబడును.

Dr. U. N. CHAKRAVORTY, (A. P, I)
126/2, Hazra Rd., Kalighat.

ప్రాక్టిస్టులు:—అప్పా అండ్ కో, మెస్టర్లసీడ్, మద్రాసు. మరి అండ్ సన్సు, 93 రైలాలవారు, మద్రాసు.

తల్లిపాలు పిల్లల జన్మహక్కు. గనుక పిల్లలను తల్లిపాలతో పోషించుటయే తల్లిదండ్రుల కర్తవ్యము.

స్త్రీ రక్షణ

పండిత నోరి రామ శాస్త్రిలవారి

పథ్యములేని తియ్యని రసాయనము.

తల్లి ఆరోగ్యమును బాగుచేసి పిల్లలకు చాలినన్నిపాలు కలిగించి తండ్రికి వ్యయమును లగ్గించును. సామాన్యముగ స్త్రీలకుగల్గు అన్ని ఒబ్బులను పోగొట్టును. గర్భిణులు సేవించిన సుఖప్రసూతులై ఆరోగ్యకరమగు శిశువులుకలుగుదురు. సహజమగు స్తన్యముసమృద్ధిగా నుండును.

ఆయుర్వేదనిలయము, బెజవాడ.

వేదీలు **వస్తుగుణప్రకాశిక** వెల 5-0-0
1168

ఆయుర్వేదభూషణ, పిఠాపురి నాగుదేవశాస్త్రి రచితము. సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములలో మూలికలపేర్లును, తెనుగుపదచయమున వాటి ఉత్పత్తిస్వరూపములు, రసవీర్యవిపాకములు, గుణగుణులు, గొప్పబొమధయోగములు సవివరవైద్యక్రమతత్వము ననుసరించి గుణములు అర్థవర్ణింపబడినవి. రు 5-0-0 మనియార్డరు పంపి దగ్గర వైలుస్టేషన్ పేరు తెలుపుపెడల వాస్తవిలు మేమే ధరించి పుస్తకము పంపుదుము. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాయండి.

ఈస్ట్ అండ్ వెస్ట్

అతి దీర్ఘానుభవముకలిగి అత్యంత గౌరవనీయమయిన భారతీయ భీమా కంపెనీ

ఇప్పుడు

మిక్కిలి సమర్థతతోకూడిన యాజమాన్యము క్రింద పనిచేయుచున్నది

అమలులోనున్న
జీవిత భీమా 2 కోట్లు
ఎసెట్లు మొత్తం 40 లక్షలు
ప్రీమియముల రాబడి 8 లక్షలు
జీవిత ఫండు 35 లక్షలు
పంచిపెట్టబడిన క్లెయిములు 20 లక్షలు

ఈస్ట్ & వెస్ట్ భీమాకంపెనీ 80 సంవత్సరములను డిసెంబరుమైన రక్షణపన్నాలు, తక్కువ ఖరమైన నేపకున్నా దేశమంతటా పేరు సంపాదించుకున్నది. ఈస్ట్ అండ్ వెస్ట్ పాలసీల ద్వారా 30 వేల కుటుంబములకు క్షేమము చేకూరినది. 20 లక్షల రూపాయలకు మించిన క్లెయిములు చెల్లించబడినవి. ఈ క్రొత్త యాజమాన్యముక్రింద తిరిగి ఈస్ట్ అండ్ వెస్ట్ భీమావ్యాపారములో అత్యంత క్షేమకరమునూ, పుష్కలమునూ అయినమార్గము తొక్కుచున్నది.

భారతదేశములోని సివిలియనుల జీవితములు హెచ్చు ప్రీమియములు లేకనే యుద్ధ ప్రమాదములనుండి భీమా చేయబడును.

ఈస్ట్ అండ్ వెస్ట్ ఇన్స్యూరెన్స్ కం॥ లిమిటెడ్.

ఈస్ట్ అండ్ వెస్ట్ బిల్డింగ్, అపోలోస్ట్రీట్, ఫోర్టు, బొంబాయి.

అంతటా బ్రాంచీలు, ఏజన్సీలు కలవు.

త్వరలోనే ఈస్ట్ అండ్ వెస్ట్ కంపెనీ అగ్నిబీమాపన్తు, నౌకా బీమాలైన జనరలు భీమాశాఖలలో పని ప్రారంభించనున్నది.

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.